

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 90 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# రాటుదేలుతున్న రాజకీయ హత్యలు

కాళేశ్వరం ప్రాజెక్ట్ హత్యా రాజకీయాలను పురికొల్పుతుంది

హత్య రాజకీయాలతో ప్రజలకు ఏం సంకేతమిస్తున్నారు

ప్రతి రాజకీయ హత్యలో నాయకులదే ముఖ్యపాత్ర

రాజకీయ కక్ష సాధింపు కోసం ఎవరినైనా హత్య చేయడమేనా

మొన్న వామన రావు దంపతుల హత్య... నేడు రామలింగమూర్తి హత్య


హత్య రాజకీయాలకు ఆధారాలు కూడా ఉండట్లేదు

కిరాయి రౌడీలు కిరాతక హత్యలు చేస్తున్నారు

రాజకీయ ఆధిపత్యం రాజీలేని హత్యలను చేయిస్తుంది

రాజకీయ ఆధిపత్య పరువు కోసం ఎన్ని ప్రాణాలైనా తీస్తున్నారు

డాక్టర్ బరిగెల శివ



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

హత్య రాజకీయాలతో ప్రజల్లో భయాందోళనలు పుట్టిస్తున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మండిపడ్డారు. నేటి సమాజంలో మనుషుల ప్రాణాలకు లెక్క లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాల పనితీరులో జరిగిన లోపాలను లొసుగులను అవినీతిని మోసాలను అక్రమాలను ప్రజల ముందు ప్రశ్నించడంలో న్యాయవాదులైన రాజకీయ నాయకులు ఉద్యమకారులైన ఎవరైనా బలి పశువులు కాక తప్పదు అనే కోణంలో మొన్న న్యాయవాదులైన వామన రావు దంపతుల హత్య ఎంతటి భయంకరాన్ని సృష్టించిందో నేడు రామలింగమూర్తి హత్య కూడా అంతే భయంకరాన్ని సృష్టిస్తూ తెలంగాణ ప్రజల్ని అత్యంత భయాందోళనలకు గురిచేస్తుందన్నారు. రాజకీయ హత్యలు సామాన్యులను హత్యలు చేసేవాళ్లను తక్షణమే ఎన్కౌంటర్ చేసే చట్టాలు రావాలని సూచించారు. ప్రభుత్వాలు సరైన విధంగా పరిపాలిస్తే ప్రజా సొమ్ము దుర్వినియోగంపై న్యాయస్థానాలలో కేసులు ఎందుకు పడతాయి అంటూ చురకలు వేశారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు జవాబుదారీగా పని చేసినప్పుడు అవినీతి ఎందుకు - మిగతా 3లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# సమస్యలు సవరించండి.. సత్వర న్యాయం చేయండి

శాశ్వత పరిష్కారంగా ఎస్సీ వర్గీకరణ జరగాలి

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



6

# ఆచార్య బాలకృష్ణారెడ్డికి ఆహ్వానం

రాజనీతి శాస్త్ర సెమినార్ కు ఆహ్వానించిన హెచ్ఓడి డాక్టర్ సంగినేని వెంకట్

ఉన్నతమైన లక్ష్యాలను లక్ష్యసాధనాలుగా వ్యాపింపజేస్తున్న టీజీ సిహెచ్ఈ చైర్మన్ ఆచార్య. బికేఆర్

ఆచరణకు సాధ్యం కానీ విద్యా విధానాలను రూపింప చేస్తున్నారు



వివరాలు 6లో

# మెగా జాబ్ మేళాకు.. భారీ స్పందన



ప్రముఖులతో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బరిగెల శివ

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ముఖ్య లక్ష్యం

**కర్నూలు జిల్లా(జై భీమ్ న్యూస్)**

అత్యంత ప్రముఖులు పాల్గొన్న జాబ్ మేళా కర్నూలు జిల్లా ఆలూరు మండలంలో చోటుచేసుకుంది. డిసిసి చైర్మన్ శివప్రసాద్, దుర్గాప్రసాద్ ఇరువురు సమక్షంలో నిర్వహించబడిన మెగా జాబ్ మేళా కార్యక్రమం పార్టీలకు అతీతంగా జై భీమ్ బహుజన - మిగతా 3లో..





జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సంపాదకీయం

## ‘ఆపరేషన్ కగార్’తో జరిగేదేమిటి?

నక్సలైట్ ఉద్యమం పూర్తిగా హింసను వది లిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో పాల్గొనా ల్సిన అవసరం ఉంది. అలాగే, ప్రభుత్వం తిరుగుబాటుదారుల ప్రాథమిక సమస్యల ను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవా లి. భూసంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి, సామాజిక, -ఆర్థిక, న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తిరుగుబాటుదారులకు సామాజిక జీవితంలో తిరిగి చేర్చేందుకు పునరావాస ప్రణాళికలు రూపొందించాలి. సాయుధ పోరాటం ద్వారానే మార్పును తేవగలదనే లక్ష్యంగా ఉండవచ్చు. కానీ, చారిత్రకంగా చూస్తే ప్రజాస్వామ్య మార్గమే స్థిరమైన పరిష్కారం. హింసను వదిలిపెట్టి ప్రజా స్వామ్య వ్యవస్థలో సమస్యలను పరిష్కరిం చుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధిని, శాంతిని సాధించవచ్చు. సమాజ మార్పును సాయుధ పోరాటం ద్వారా సాధించాలని ప్రయత్నించడం ఒక సిద్ధాంతానికి ఆచరణ రూపం కావచ్చు. కానీ చారిత్రక క్రమంలో దీర్ఘకాలిక సంఘర్షణలు భారీ ప్రాణ నష్టం చేకూరుస్తాయి. సామాజిక అస్థిరతలకు దారితీస్తుంది. దీనికి విరుద్ధంగా ప్రజాస్వామ్య విధానాలను అనుసరిస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు, రాజకీయ లక్ష్యాలను సాధించేందుకు స్థిరమైన, సమగ్ర మార్గాన్ని అందిస్తుంది. గ్లోబల్ పీస్ ఇండెక్స్ నివేదికల ప్రకారం గత దశాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన వివిధ సాయుధ సంఘర్షణలు ప్రధానంగా అధికారం పట్ల నిషేధం విధించే ప్రబలమైన పాలక వ్యవస్థల కిందే చోటుచేసుకున్నాయి. ముఖ్యం గా మధ్యప్రాచ్యం, ఉత్తరాఫ్రికా, ఉప సహారా ఆఫ్రికాలో ఇవి మరింత తీవ్రంగా కనబడుతున్నాయి. ఈ హింస తీవ్ర మానవీయ సంక్షోభాలకు కారణమవ్వడంతో పాటు, ఆర్థిక పురోగతిని అడ్డుకుంటూ, సామాజిక సమగ్రతను చెదరగొట్టాయి. దీని విరుద్ధంగా, ప్రజాస్వామ్య పాలనను స్వీకరించిన దేశాలు ఎక్కువ స్థిరతను, అభివృద్ధిని సాధించాయి. ఉదాహరణగా కోల్డ్‌వార్ ముగిసిన తర్వాత, ప్రజాస్వామ్య మార్గాన్ని అవలంబించిన తూర్పు యూరోప్ దేశాలు, రాజకీయ స్థిరతను, ఆర్థిక వృద్ధిని అనుభవించాయి. మార్పు సులభంగా రాకపోయినా, దీర్ఘకాలికంగా ప్రజాస్వామ్యం, పౌరసంబంధాల పెరుగుదల, ప్రభుత్వ జవాబుదారీతనం, మానవ హక్కుల పరిరక్షణ వంటి ప్రయోజనాలను అందించింది. అరబ్ స్ప్రింగ్ ప్రజాస్వామ్య పోరాటానికి, సాయుధ పోరాటానికి మధ్య వ్యత్యాసాన్ని బహిరంగంగా చూపిస్తుంది. ట్యూనీషియాలో ప్రశాంత ఉద్యమం ప్రజాస్వామ్య సంస్కరణలకు దారి తీసింది. అయితే సిరియా లాంటి దేశాలు సాయుధ పోరాటంలో నలిగిపోగా, అవి తీవ్ర మానవీయ సంక్షోభాలను ఎదుర్కొంటూ తీవ్ర అస్థిరతను అనుభవించాయి. సమాచార విశ్లేషణలు కూడా ప్రజాస్వామ్య మార్గాన్నే సమర్థిస్తున్నాయి. జర్నల్ ఆఫ్ పీస్ రీసెర్చ్‌లో ప్రచురితమైన అధ్యయనంలో ప్రజాస్వామ్య దేశాలు, నియంతృత్వ పాలన కలిగిన దేశాలతో పోలిస్తే అంతర్గత సంఘర్షణలను తక్కువగా ఎదుర్కొంటాయని కనుగొన్నారు. భారతదేశంలోని నక్సలైట్, మావోయిస్టు తిరుగుబాటు, సామాజిక-, ఆర్థిక అసమానతలు, రాజకీయ వివక్షను ఎదుర్కొనే అసంతృప్తుల నుండి జన్మించింది. అయితే, ఇది సాయుధ పోరాటాన్ని ఆశ్రయించడంతో వేలాది మంది మరణించగా ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడింది. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరీలో భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా రైతుల తిరుగుబాటు నక్సలైట్ ఉద్యమానికి ఆరంభంగా మారింది. ఆ తర్వాత, ఇది పెద్ద ఎత్తున రక్తపాతం, విధ్వంసం సృష్టిస్తూ దేశంలోని తూర్పు, మధ్య, దక్షిణ భారత ప్రాంతాల్లో విస్తరించింది. 1980 నుండి 2015 మధ్యకాలంలో ఈ ఉద్యమం 20,012 మంది మరణాలకు కారణమైంది. ఇందులో 4,761 మంది నక్సలైట్లు, 3,105 మంది భద్రతా సిబ్బంది, 12,146 మంది సాధారణ పౌరులు ఉన్నారు. 2010 నుండి సంవత్సరానికి సగటున 417 మంది సాధారణ పౌరులు మావోయిస్టుల హింసకు బలయ్యారు. నక్సలైట్ హింస వల్ల పలు రాష్ట్రాల్లో పెట్టుబడులు తగ్గిపోయాయి, మౌలిక వసతుల అభివృద్ధి నిలిచిపోయింది, విద్య-, ఆరోగ్య సేవలు ప్రభావితమయ్యాయి. పేదరికం, వెనుకబడిన ప్రాంతాలు మరింత వెనుకపడటం జరిగింది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం అనేక వ్యూహాలను ప్రయోగించింది. 2009లో ప్రారంభమైన ఆపరేషన్ గ్రీన్ హంట్ కింద 75,000 మంది సైనికులు, పారామిలిటరీ దళాలను నక్సలైట్ ప్రభావిత రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. అయితే, దీనివల్ల కొంతమంది తిరుగుబాటుదారులను నిర్మూలించినా, అనేక మందిపై మానవ హక్కుల ఉల్లంఘనల ఆరోపణలు రావడంతో ఈ పోరాటం మరింత సంక్లిష్టంగా మారింది. పార్టీలు వేరైనా కాంగ్రెస్, బిజెపి నేతల అసలు లక్ష్యం ఈ దేశంలో అడవులు, గనులు, పోర్టులు, ప్రభుత్వరంగ సంస్థలను, ప్రజల సహజ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడమే. కనుక ఈసారి చత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ల సందర్భంగా హెూం మంత్రి అమిత్ షా ‘మావోయిస్టు రహిత భారత్ అనే స్వప్నం సాకారమవుతోంది’ అన్నారు. త్వరలో దేశంలో ‘మావోయిస్టు ఉద్యమం’ అంతరిస్తుంద’ని అన్నారు. ఇంతకు ముందు చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు, ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పుడు నక్సల్స్‌ను రూపుమాపేందుకు ఫేక్ ఎన్‌కౌంటర్లతో సైనిక బలగాలతో వైమానిక దాడులు చేశారు. ఆధునిక ఆయుధాలతో ఉద్యమాన్ని అణచివేసేందుకు గట్టిగా కృషి చేస్తూనే ఉన్నారు. అయినా అది కొనసాగుతూనే ఉంది. కానీ ఎందరో నక్సల్స్ మరణించినా ఈ ఉద్యమం ఏం సాధించింది? ఆత్మపరిశీలన చేసికొని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటే మంచిది. రాజ్యం బలంగా ఉంది. కక్షతో ఉంది. ఇప్పుడు ఉన్న దారి వెనుకకు తగ్గటం మంచిది. నక్సలైట్ ఉద్యమం దశాబ్దాలుగా సాగుతున్నా తన లక్ష్యాలను సాయుధ పోరాటం ద్వారా సాధించలేకపోయింది. దీని విరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని స్వీకరించిన రాష్ట్రాలు మేలైన అభివృద్ధిని సాధించాయి. ఉదాహరణగా కేరళను పరిశీలిస్తే అక్కడ వామపక్ష రాజకీయాలు ప్రభావవంతంగా ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థకు కట్టుబడి ఉండటం వల్ల అది నక్సలైట్ హింసను నివారించగలిగింది. సమగ్ర భూసంస్కరణలు, సమాజ సంక్షేమ కార్యక్రమాలు, విద్య -ఆరోగ్య రంగాల్లో మెరుగైన అభివృద్ధి కేరళను మిగిలిన రాష్ట్రాల కంటే ముందుకు నడిపించాయి. ఇక ఢిల్లీలో అవినీతికి వ్యతిరేక ఉద్యమం నుండి ఉద్భవించిన ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించి విజయాన్ని సాధించింది. ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చి విద్య, ఆరోగ్యం, ఇతర ప్రజాసేవలను మెరుగుపరిచింది. ఇది ప్రజాస్వామ్య మార్గంలో మార్పు సాధ్యమనే విషయాన్ని నిరూపించింది. నక్సలైట్ ఉద్యమం పూర్తిగా హింసను వదిలిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో పాల్గొనాల్సిన అవసరం ఉంది. అలాగే, ప్రభుత్వం తిరుగుబాటుదారుల ప్రాథమిక సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. భూసంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి, సామాజిక, -ఆర్థిక, న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తిరుగుబాటుదారులకు సామాజిక జీవితంలో తిరిగి చేర్చేందుకు పునరావాస ప్రణాళికలు రూపొందించాలి. సాయుధ పోరాటం ద్వారానే మార్పును తేవగలదనే లక్ష్యంగా ఉండవచ్చు. కానీ, చారిత్రకంగా చూస్తే ప్రజాస్వామ్య మార్గమే స్థిరమైన పరిష్కారం. హింసను వదిలిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధిని, శాంతిని సాధించవచ్చు. నక్సలైట్ ఉద్యమం అసమానతల సమస్యలనుండి పుట్టినా హింసాత్మక మార్గాన్ని అనుసరించడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరిగింది. ప్రజాస్వామ్య మార్గాన్ని స్వీకరించడం ద్వారానే అసమానతలను తగ్గించి, అభివృద్ధి సాధించగలం. నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత శాంతి, న్యాయబద్ధమైన మార్పు రావాలంటే ప్రజాస్వామ్య మార్గాన్నే అనుసరించాలి.

# ఉపాధికి ఊతమివ్వని ఉత్పాదక రంగం

భారత దేశంలో 50% మంది స్వయం ఉపాధి రంగంలో ఉపాధి పొందుతున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎస్ఒ నివేదించింది. ఒకరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి చూసుకోవాలని మన నేతలు నిత్యం చేసే ప్రచారాన్ని చూసి ఇది మంచిదే అని అనుకోడానికి లేదు. ఎందుకంటే భారతదేశంలో ముఖ్యంగా స్వయం ఉపాధి రంగం దారుణంగా ఉంది. స్వయం ఉపాధి రంగంలో స్థిరపడాలనుకునే వారికి సపోర్ట్ ఉండదు. ఉద్యమిమిత్ర, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, గోపాలమిత్ర, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, ప్రధాన మంత్రి సంచాయిని యోజన అన్నీ దండగమారి పథకాలే. 2022 లెక్కల ప్రకారం ఉద్యోగం పొందిన భారతీయుడు సగటున నెలకు 19,000 రూపాయల వేతనం పొందుతుంటే, స్వయం ఉపాధి రంగంలో సగటు భారతీయుడు రూ.11,973 మాత్రమే ఆదాయం పొందుతున్నారు.క్యాజువల్ కార్మికులు సగటున నెలకు కేవలం రూ.8,267 మాత్రమే వేతనం పొందుతున్నాడు. ఇందులో కూడా స్త్రీ పురుషుల మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంటుంది. ముఖ్యంగా స్వయం ఉపాధి రంగంలో స్త్రీలు ఆదాయం మరీ తక్కువగా వస్తుంది. వాస్తవానికి వారి కష్టాన్ని లెక్కించడం లేదు. భారతదేశంలో యువత ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొనే రేటు అంటే శ్రామికశక్తి భాగస్వామ్య రేటు(లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు) కూడా గణనీయంగా తగ్గిపోతుంది. 2000 సంవత్సరంలో ఈ రేటు 54% ఉండగా, 2022 నాటికి 42 శాతానికి పడిపోయింది. శ్రామికశక్తి భాగస్వామ్య రేటు అంటే ఆర్థిక వ్యవస్థలో పనిచేస్తున్న 16-64 సంవత్సరాల వయస్సు గల శ్రామిక జనాభాలో ఉపాధి కోరుకునే వారి జనాభా శాతం. ఇది ఒక కీలకమైన ఆర్థిక సూచిక. గత రెండు దశాబ్దాలుగా ఇది గణనీయంగా పడిపోయింది. జనాభాలో కార్మికుల సంఖ్య కూడా 2000 సంవత్సరంలో 60.2 శాతం నుంచి 2022 నాటికి 52.9 శాతానికి పడిపోయింది. కార్మిక భాగస్వామ్య రేటు కూడా పురుషుల కన్నా మహిళల్లో ఎక్కువపడిపోయింది. 2000 %-% 2022 మధ్య పురుషుల్లో ఇది 8.1% పడిపోగా, మహిళల్లో 14.4 శాతం పడిపోయింది. 20002019 సంవత్సరాల మధ్య మొత్తం ఉద్యోగాల్లో నైపుణ్యాలు గల ఉద్యోగాలు పెరుగుతూ వచ్చాయి. మరోవైపు చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం కరువయ్యింది. బ్యాంకుల నుండి అరువు పుట్టాలంటే డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఉండాలి, సిబిల్ రేటింగ్ ఉండాలి, బ్యాంక్ అధికారులతో సత్సంబంధాలు ఉండాలి, లిక్విడ్ షూరిటీ ఉండాలి. దాదాపు ఎనభై శాతం దరఖాస్తులు తిరస్కరించపడుతున్నాయి. ప్రజాధనంతో లావాదేవీలు జరిపే ఈ బ్యాంకులు బడా పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులతో బంధం ఉన్న వారికి లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తున్నారు. వాటిని వసూళ్లు చేయలేక, కనీసం వారిని ప్రశ్నించడం కూడా చేతకాక ప్రజాధనాన్ని ప్రభుత్వం మాఫీ చేస్తున్నారు. సామాన్యుల విషయంలో బ్యాంకులు ప్రవర్తించే తీరు దారుణంగా ఉంటుంది. రైతులు, కిరాణా వ్యాపారస్తులు, చిన్న పారిశ్రామికవేత్తలు తాము చెల్లించాల్సిన వాయిదా సక్రమంగా లేకపోతే విరుచుకుపడే బ్యాంకులు బడాబాబుల పారు బకాయిల విషయంలో ఎందుకు నోరు మెదపలేదు. ప్రతి రోజూ కనీసం పది నుంచి ఇరవై వరకు చిన్న, మధ్య తరహా పరిశ్రమలను మూసివేస్తున్నట్టు లేదా వేలం వేస్తున్న ప్రకటనలు హిందూ పత్రికలో కనిపిస్తాయి. ఒక్క హిందూ దినపత్రిక దక్షిణ భారత ఎడిషన్‌లో నెలకు వెయ్యికి పైగా పరిశ్రమలకు ఉరితాడు వేస్తున్నట్టు బ్యాంకుల ప్రకటనలు కనిపిస్తాయి. మొత్తం ఆంగ్ల పత్రికల్లో ప్రకటనలు లెక్కిస్తే ఈ సంఖ్య 2000 కి తక్కువేమీ కాదు. కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల తాము అందిస్తున్న సహకారం చాలా ఉందని, బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్, అనుపమ్ ఖేర్ ఫోటోతో పూర్తి పేజీ ప్రకటనలతో అప్పుడప్పుడు దేశంలోని అన్ని భాషలలో గొప్పగా చెబుతుంటుంది. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు గొప్ప అవకాశం అంబుడ్స్‌మెన్ ఈ తరహా విధానమని, తక్షణ పరిష్కారానికి వినియోగించుకోవాలని రిజర్వు బ్యాంకు తరపున ప్రకటనలలో సారాంశంగా ఉంటుంది. పై ప్రకటనలలో వాగాడంబరం తప్ప చిన్న పరిశ్రమలు నెలకొల్పే వారికి ప్రోత్సాహకాలు ఏమీ లేవని తేలుతున్నది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ఓ లెక్క ప్రకారం 60 లక్షల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతకు గురైనట్టు సమాచారం. పెద్ద నోట్ల రద్దు, కోవిడ్ కారణంగా ఈ సంఖ్య తీవ్రంగా పెరిగింది. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వీరికి ఒరిగింది ఏమీ లేదు. స్వయంకృషితో పది మందికి ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపిస్తున్న వారికి ప్రోత్సాహం కరువవుతున్నది.

## మిర్చి రైతులను ఆదుకుని తీరుతాం

**కేంద్రం దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లాం**

**ధరలు పడిపోవడంతోనే రైతులకు నష్టం**

**ఢిల్లీలో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(జై భీమ్ న్యూస్):**

మిర్చి రైతులను ఆదుకొంటామని.. వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఆ క్రమంలో కేంద్రం ఎదుట కొన్ని ప్రతిపాదనలు ఉంచామని చెప్పారు. అంశంపై సమీక్ష చేసి.. ఏ విషయం శుక్రవారం చెబుతారని తెలిపారని ఆయన పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాలని కేంద్రాన్ని తాము కోరినట్లు తెలిపారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు అవుతోందని వివరించారు. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది ధరలు పడిపోయాయన్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో రైతులు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాలని కేంద్ర మంత్రిని తాము కోరామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మిర్చి ఎగుమతులను ప్రోత్సహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఇక ధరల స్థిరీకరణ కోసం ఆలోచన చేస్తున్నామన్నారు. అందుకోసం కేంద్ర వాణిజ్య శాఖతో సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం సేకరించాలంటే కొన్ని సమస్యలు ఉన్నాయని చెప్పారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేలా పని చేస్తున్నామన్నారు. ఇక బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకారం కోరామని చెప్పారు. అందులోభాగంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో తాను చర్చించినట్లు పేర్కొన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్‌తోపాటు జల్‌జీవన్ మిషన్ గురించి సైతం తాను మాట్లాడానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను సరిగా ఉపయోగించుకోలేదని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల.. జల్‌జీవన్ మిషన్ కింద రూ.27 వేల కోట్లే వస్తోందని.. కానీ ఇంకో రూ.54 వేల కోట్లు కావాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. ఈ రోజు కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో.. రైతులు నష్టపోతున్నారని ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో వారిని ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శిని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయం చేయాలని వైఎస్ జగన్‌కు సీఎం చంద్రబాబు చురకలంటించారు. వైఎస్ జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నా జగన్ గుంటూరు వెళ్లారని గుర్తు చేశారు. ఈసీ ఆదేశాలను కూడా జగన్ పట్టించుకోలేదని చెప్పారు. కోడ్ ఉల్లంఘించి.. జగన్ మిర్చి యార్డుకు వెళ్లారని చెప్పారు. కోడ్ ఉన్నందున రావడానికి వీల్లేదని పోలీసులు సైతం ఆయనకు తెలిపారన్నారు. రావొద్దని ముందే చెప్పినా మిర్చి యార్డుకు వెళ్లి.. తనకు భద్రత కల్పించ లేదని వైఎస్ జగన్ అంటున్నారని వ్యంగ్యంగా అన్నారు. ఎన్నికల సంఘం కంటే.. వైఎస్ జగన్ గొప్పవారు కాదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## మహిళా డ్రగ్ పెడ్లర్ అరెస్ట్

**హైదరాబాద్,ఫిబ్రవరి20(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌లో సైబరాబాద్ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అంతరాష్ట్ర మహిళ డ్రగ్ పెడ్లర్‌ను అరెస్ట్ చేశారు. బెంగళూర్‌కు చెందిన శతాబ్ది మన్నాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద రూ.6 లక్షల విలువ చేసే 60 గ్రాముల డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగో పరారీ అయ్యాడు. మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. సైబరాబాద్ మియాపూర్ పోలీసుల దాడులు జరిపారని చెప్పారు. బెంగళూర్ నుంచి వచ్చిన మహిళ శతాబ్ది మన్న (24) వద్ద 60 గ్రాముల డ్రగ్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్ సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడు ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగో పరారీలో ఉన్నారని అన్నారు. బెంగుళూరులో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన శతాబ్ది మన్నా పట్టుబడ్డారని చెప్పారు. అక్కడే ఆఫ్రికాకు చెందిన విద్యార్థి వారెన్ కొకరంగోతో పరిచయం ఏర్పడిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో నిందితురాలు డ్రగ్స్ సరఫరా చేస్తుందని వెల్లడించారు. బెంగుళూరు నుంచి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించామని అన్నారు. ఓఆఓం డ్రగ్ డెలివరీ చేసేందుకు హైదరాబాద్ నగరంలోని మియాపూర్‌కు వచ్చినట్లు గుర్తించామని చెప్పారు. నిందితురాలు వద్ద రూ.6 లక్షల విలువ చేసే 60 గ్రాముల ఓఆఓం డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డ్రగ్ పెడ్లర్స్‌పై గట్టి నిఘా పెట్టామని మాదాపూర్ డీసీపీ వినీత్ హెచ్చరించారు.

## ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం

**ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్‌కు ఆదేశం**

**టిబి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్**

**విజయవాడ,ఫిబ్రవరి20(జై భీమ్ న్యూస్) :**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన వీరుళ్లపాడు మండలం, గూడెం మాధవరం ఫీల్డ్ అసిస్టెంట్ మన్నే సుధీర్ సస్పెన్షన్‌కు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలిచ్చారు. గ్రామంలో వేతనదారులకు పనులు కల్పించడంలోనూ సగటు వేతనం విషయంలో జిల్లాలోనే అట్టడుగు స్థానంలో నిలిచినందున చర్యలు తీసుకున్నారు. అలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు, సమావేశాలకు హాజరుకానందున క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్ ఆదేశాలిచ్చారు. ఈ విషయమై సుధీర్‌కు నోటీసులు కూడా జారీఅయ్యాయి. ఇదిలావుంటే జిల్లాలో క్షయను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కలిసికట్టుగా అడుగేయాల్సిన అవసరముందని.. ఈ దిశగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్‌టీఈపీ కింద చేపడుతున్న టీబీ నియంత్రణ కార్యక్రమాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స, ఉచిత మందుల పంపిణీ, నిక్షయ్ పోషణ్ యోజన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో టీబీ నిర్మూలన కూడా ప్రధానమైందని, ముఖ్యంగా వల్నరబుల్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 2018లో ఏర్పడిన జిల్లాస్థాయి టీబీ ఫోరం కమిటీ ఏడాదికి రెండుసార్లు సమావేశ మవుతోందని.. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 10 టీబీ యూనిట్ల ద్వారా ఎన్‌టీఈపీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్షయను తొలిదశలోనే గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందని, ఈ నేపథ్యంలో స్క్రీనింగ్‌కు చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాధి ఒకరినుంచి మరొకరికి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. టీబీ ఛాంపియన్ల సహకారంతోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోగికి చికిత్స సమయంలో నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ప్రతినెలా రూ. వెయ్యి డీబీటీ ద్వారా అందించడం జరుగుతోందని.. ఇలాంటి ప్రభుత్వ మద్దతుతో పాటు మిగిలిన వారుకూడా నిక్షయ్ మిత్రలుగా ముందుకొచ్చి రోగులకు పోషకాహార బాస్కెట్లు అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయన్నారు. ప్రైవేటు ప్రాక్టీషనర్లు, ల్యాబ్స్, కెమిస్ట్స్ తదితరులు టీబీ కేసులపై ప్రభుత్వానికి సమాచారమిచ్చేలా పటిష్ట పర్యవేక్షణ అవసరమన్నారు. నియంత్రణలో వినూత్న చర్యలు చేపట్టే దిశగా స్థానిక సంస్థలను ప్రోత్సహించేందుకు టీబీ ముక్త్ పంచాయతీ కార్యక్రమాన్ని కూడా అమలుచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈకార్యక్రమంలో భాగంగా గుణదలకు చెందిన ఓ టీబీ ఛాంపియన్ వ్యాధిని జయించిన ఉదంతాన్ని వివరించారు.

## కమ్యూనిస్టులపై కెసిఆర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**సహకరిస్తే త్యగధనులు...లేకుంటే తొత్తులా**

**కెసిఆర్ తీరుపై మండిపడ్డ కూనంనేని**

**హైదరాబాద్,ఫిబ్రవరి20(జై భీమ్ న్యూస్) :**

కమ్యూనిస్టు పార్టీలపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు సహకరిస్తే కమ్యూనిస్టులు త్యాగధనులా... సహకరించకపోతే తొత్తులా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు తొత్తులుగా కమ్యూనిస్టులు మారారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టుల త్యాగాలేంటో కేసీఆర్‌కు బాగా తెలుసని అన్నారు. సీఎం పదవి లేకుండా కేసీఆర్ ఉండలేరా అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల పక్షాన ఉండటం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. కమ్యూనిస్టుల ఎజెండా తీసుకుంటామని.. వారినే మోసం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని విమర్శించారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారని భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఖండించారు. కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదన్నారు. కేసీఆర్ బీజేపీకి భయపడుతున్నారా? లేక మోదీకి భయపడుతున్నారా అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో భాజపాకు లాభం చేకూర్చేలా కేసీఆర్ వ్యహరించలేదా? భాజపా పట్ల భారాస వైఖరేంటో స్పష్టంగా ప్రకటించాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.

# రాటుతేలుతున్న రాజకీయ హత్యలు

మొదటి పేజీ తరువాయి

జరుగుతుందన్నారు. రాజకీయాల్లో నాయకులు పార్టీలు మారినంత సులువుగా రాజకీయ అవినీతిపై ప్రశ్నించిన ప్రముఖుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసులు వేస్తున్న ప్రతి ఒక్కరిని వెంటాడుతూ హత్యలు చేస్తున్నారని దానిని తెలంగాణ సమాజం తీవ్రంగా పసిగట్టాల్సిన అవసరం ఉందన్నారు.( ఎన్డిఎఫ్ఏ) నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కాళేశ్వరం ప్రాజెక్టు పై నివేదికను ఇచ్చి ఇప్పటికి ఇంచుమించు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై చర్యలు తీసుకోకపోవడం ఎంతటి దుశ్చర్యగా మారిపోయిందో రాజకీయ పరిణామాలు వెల్లడిస్తున్నాయన్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న రాజకీయ స్వార్ధపు వెధవలను ప్రజలు తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.హత్యా రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్ పెట్టింది పేరుగా పేరుగాంచిందని అట్టి సంస్కృతిని తెలంగాణ రాష్ట్రంలో అవలంబిస్తున్నారని దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినప్పుడు అక్రమాలు జరిగినప్పుడు ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగినప్పుడు జాతీయస్థాయి కమిటీల నివేదికలు చెత్తబుట్టలో వేయడానికేనా అంటూ తీవ్రంగా మందలించారు.హెచ్ఆర్సీ కేసు విచారణ రామలింగమూర్తి ప్రాణాలు తీసింది అని తెలంగాణ సమాజం స్పష్టంగా విశ్వసిస్తుందన్నారు.దానిని భూతగాదాలతో పోలుస్తూ ముందస్తుగానే భూ వివాదాన్ని సృష్టించిన నాయకులు అనుకున్న విధంగానే హత్యపై భూ వివాదం రాజకీయాలను అలుముతున్నారన్నారు. మేధావులు చల్లగుండ కేసోటైతే నిందోటి అంటగడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రాజకీయ హత్య వెనకాల రాజకీయ నాయకుల కుట్రలు దాగి ఉంటున్నాయని అన్నారు. రాజకీయ నాయకుల పై చర్యలు తీసుకునే సాహసం అధికారులకు లేకనే రాజకీయ హత్యలను దారిమల్లిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.నడిరోడ్డుపై వామనరావు దంపతుల న్యాయవాదుల హత్యను సుమోటోగా స్వీకరించిన ఉన్నత న్యాయస్థానం కేసును ఎటుదారు మళ్లించిందో ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు.సరిగ్గా అదే సమయంలో అదే కళేశ్వరంపై కేసు వేసిన రామలింగమూర్తి దారుణ హత్య చేయబడడం మరో సంచలనంగా మారడంతో ప్రజలంతా రాజకీయ నాయకులే హత్యలు చేయించారని బలంగా ప్రకటిస్తుంటే నాయకులు మాత్రం ముందస్తుగానే సర్దుకుంటూ మాకేం సంబంధం లేదంటూ చేతులెత్తేస్తున్నారన్నారు. రాజకీయంలో ఆరితేరిన పరిజ్ఞానవంతులైన మేధావులే ప్రజా వ్యతిరేకతను రాజకీయ స్వార్థాన్ని భరించలేక చివరకు హత్యలు చేయించే స్థాయికి దిగజారుతున్నారన్నారు. న్యాయస్థానాలపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు.

స్వయంగా న్యాయవాదులను నడిరోడ్డుపై విచక్షణ రహితంగా హత్య చేసినప్పటికీ దుండగులు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారంటే ప్రజాస్వామ్యంలో న్యాయం ఉందా అంటూ ప్రశ్నించారు.ప్రభుత్వ ఆస్తుల రక్షకులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అంగరక్షకులను కేటాయించాలని కోరినారు. దుర్మార్గపు రాజకీయ ముసుగులో రాజకీయ నాయకులు దుండగుల్ల అంతర్జాతీయ దొంగల ముఠాగా తయారవుతున్నారని తీవ్ర పదజాలంతో హెచ్చరించారు. అలాంటి నాయకులు రాజకీయంలో ఉండడానికి ఆస్కారం లేదన్నారు.ప్రజలను రక్షించాల్సిన ప్రజా నాయకులు అధికారులు రాజకీయ బలాన్ని రాజకీయ స్వార్థాన్ని అడ్డం పెట్టుకొని ప్రజల ప్రాణాలను న్యాయవాదుల ప్రాణాలను కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసులు వేస్తున్న వాళ్ల ప్రాణాలను బలిగొంటామంటే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదన్నారు.కొన్ని భయంకరమైన కేసుల్లో ప్రేరేపిత వ్యక్తులపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హత్య చేసిన ప్రతి ఒక్కడు రాజకీయ నాయకులతో ఫోటోలు దిగుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసుకుంటున్నారన్నారు. లేదంటే రాజకీయ నాయకులకు ప్రధాన అనుచరులుగా తిరుగుతున్నరన్నారు. మొదటినుండి జై భీమ్ పత్రిక భూకబ్జాలపై వందలకు పైగా వ్యాసాలు రాస్తున్నామని తెలంగాణ ప్రజలు తెలంగాణ ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉందన్నారు.ఉన్నత అధికారులలో స్వార్థం లేకపోతే హత్యలు జరగబోతున్నాయని ముందస్తుగా తెలుస్తున్నప్పటికీ వాటన్నిటిని ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారన్నారు.దొంగ ఆస్తులు సంపాదించుకోవడం పార్టీలు మారడం హత్యలకు పూనుకొనడం హత్యా రాజకీయాలను ప్రేరేపించడం ఇదేనా రాజకీయం అంటే..... అని సూటిగా అడిగారు.రహస్య రాజకీయ ఒప్పందాలు కూడా రాజకీయ హత్యలాంటివేనని వాక్యానించారు.పేరు మోసిన రాజకీయ నాయకులు తెలంగాణ సంపదను దోచుకున్నోళ్లంతా ఉద్యమాల కోసం ఐక్యవేదికగా సిద్ధపడ్డట్లుగా సిద్ధపడి రాజకీయ ఆధిపత్యం కోసం రాజకీయ హీనతను ప్రదర్శిస్తున్నారన్నారు. దమ్ముంటే నిజాయితీగా కొట్లాడాలి గాని ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడడం కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసులు వేస్తున్న ఒక్కొక్కరిని హత్య రాజకీయాలకు పాల్పడుతుండడం గొప్పతనంగా భావించి హీరోఇజం అనుకుంటే తెలంగాణ సమాజం అదే స్థాయిలో తిరిగి బుద్ధి చెబుతుందని గుర్తించాలన్నారు. అత్యంత ధనాపేక్ష కలిగినోళ్లే అక్రమ సంపాదనను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ హత్యలు చేయిస్తున్నారని తెలంగాణ ప్రజలు అలాంటి నాయకులపై తిరుగుబాటుతనాన్ని ప్రదర్శించాలన్నారు.హత్య రాజకీయాలకు పురికొల్పుతున్న రాజకీయ నాయకులను

రాజకీయాల నుండి శాశ్వతంగా బహిష్కరించే విధంగా రాజకీయ చట్ట సంస్కరణలు ఏర్పడాలన్నారు.ప్రజలు వేసే ఓట్లతో గెలిచిన రాజకీయ నాయకులు స్వార్థం పెంచుకొని ఓట్లు వేసిన ప్రజలను హత్యలు చేస్తామనే దుర్మార్గపు రాజకీయాలు సంపూర్తిగా నిర్మూలించబడాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్న దుండగులను అల్లరి ముకలను,నేర చరిత్ర కలిగినోలను రాజకీయ స్వార్థపరులను ప్రజాసేవకు విఘాతం కలిగించే నాయకులను ఎమ్మెల్యేలు మంత్రులు చేస్తున్న సేవలను ప్రజలకు చేరకుండా అడ్డుపడుతున్న మూరు?లను పసిగట్టి సాధ్యమైనంత మేరకు అలాంటి వాళ్లను కట్టడి చేస్తూ దూరం పెడుతూ నిజాయితీ గల రాజకీయ నాయకులుగా ప్రజల మధ్యలో నిలవాలన్నారు. మొన్న వామనరావు దంపతుల హత్య నేడు రామలింగమూర్తి హత్య ఇలాంటివి ప్రముఖంగా జరగపడుతున్న హత్యలను సిఐడి విచారణకు అప్పగించి క్షేత్రస్థాయి విచారణకు ఆదేశిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిజాయితీని చాటుకోవాలన్నారు.హత్య రాజకీయాలపై చర్యలు తీసుకోకపోవడం కూడా మరొక హత్య రాజకీయమే అంటూ పేర్కొన్నారు. హత్య రాజకీయాల వెనుక ఎంతటి వారున్నా ఉపేక్షించకుండా, క్షమించకుండా కఠినంగా శిక్షించాలని తెలంగాణ సామాన్య ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన ప్రజా నాయకులు హత్య రాజకీయాలకు పాల్పడుతుంటే అది రాజకీయం ఎట్లా అవుతుందంటూ తీవ్రంగా విమర్శించారు. అక్రమాలపై కేసులు వేస్తే ప్రాణాలు తీస్తున్నారన్నారు. అలాంటప్పుడు రాజకీయంలో అక్రమాలు ఎందుకు చేయాలని అడిగారు. కాపాడాల్సిన వాళ్లంతా అచ్చు రాజకీయాల దగ్గర కాపలదారులుగా ఉంటుండడం భరించడానికి సిగ్గు కరమన్నారు. హత్య రాజకీయాలకు ఆధారాలు లేకుండా చేస్తున్న అధికారులను కఠినాతి కఠినంగా శిక్షించాలన్నారు. అధికారం ఉంది కదా అని ఎవరు పసిగరుతలేరు అనుకోవడం పచ్చి మూర?త్వం అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయం అందరికీ సమానంగా జరగాలని పేర్కొంటూ అలాంటి సందర్భంలో సామాన్యులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ సమాజాన్ని మోసం చేసి సంపాదించిన అక్రమ సంపాదనలపై తిరుగుబాటుతనాన్ని పోరాటాలను కొనసాగిస్తున్న వాళ్లను చిత్రవధకు గురిచేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమ నిర్మాణం ఇంకెంతమందిని బలిగొంటుందో చూడాలన్నారు. అదే తరహాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డిఎఫ్ఏ నివేదికను పరిగణలోకి తీసుకొని అక్రమార్కులపై కఠినమైన చర్యలు ప్రారంభించాలన్నారు. కేసు వేసినోల్లనే హత్యలకు పాల్పడితే అక్రమాలు చేసినోల్లను వదిలివేయడానికి సిగ్గు అనిపించడం లేదా అంటూ తీవ్రంగా హెచ్చరించారు.

## విద్య పీజీ సెమిస్టర్ పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య పి.జి మొదటి సెమిస్టర్ పరిక్షల తీరుతెన్నులను రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో కలిసి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ పరీక్షా కేంద్రంలో పరిశీలించినట్టు, పరిక్షలు ప్రశాంతంగా జరుగుతునట్టు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిశిలన లో దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి.సురేష్ లాల్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ పద్మజ, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్ పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్‌కు ముఖ్య ఉపన్యాసకులుగా ప్రొఫెసర్ జి.హరగోపాల్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలో ఆధ్వర్యంలో మార్చి 21, 22 తేదీలలో భారతీయ సమాజంలో సంకీర్ణ రాజకీయాలు, సామాజిక పరిస్థితి"అనే అంశంపై జరిగే జాతీయ సెమినార్ ప్రారంభ సమావేశానికి ముఖ్య ఉపన్యాసకులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ ని ఆహ్వానించినట్లు కెయు రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు. గురువారం హైదరాబాదులో ప్రొఫెసర్ జి.హరగోపాల్ వద్దకు వెళ్లి ఆహ్వాన బ్రోచర్ అందజేశారు. ప్రొఫెసర్ జి.హర గోపాల్ తప్పకుండా జాతీయ సెమినార్ కు హాజరవుతానని అన్నారని డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపారు. ఈ ఆహ్వాన పత్రిక అందజేసిన కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు, రీసెర్చ్ స్కాలర్స్ అంకెల్ల శంకర్, కలిపికొండ వినోద్ తదితరులు ఉన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ జాతీయ మీడియా క్యాలెండర్ ను ఆవిష్కరించిన రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

అంబర్పేట్ డిడి కాలనీలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్, జాతీయ మీడియా జిల్లా అధ్యక్షులు వరిపల్లి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్, జాతీయ మీడియా క్యాలెండర్ ను రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు చేతుల మీదులుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వరిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు, మానసిక వికలాంగులకు అన్నదానం, అంధ విద్యార్థులకు స్టడి మెటీరియల్, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ,పేద విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించడం, క్యాన్సర్ పెషెంట్లకు వీల్ చైర్స్,గోమాతకు ఆహారం అందజేత, వృద్ధులకు, పేదలకు దుస్తుల పంపిణీ, పేదలకు నిత్యావసర సరుకుల అందజేత, తలసేమియా పిల్లల కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, పేదలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం, మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా అనేది తమ భాధ్యతగా భావించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట్ మెఫా అధ్యక్షులు కావలి రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఖురాన్ పట్టణస్తులైన విద్యార్థినీలు

**విద్యార్థినీలను ఘనంగా సన్మానించిన ప్రిన్సిపాల్ డి కృష్ణకుమారి.**
**కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీల తల్లిదండ్రులు.**



**వరంగల్ జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల వరంగల్ బాలికలు -1 నందు తేదీ 19/ 2/25 నాడు తక్ మీల్ ఏ ఖురాన్ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల /కళాశాల మొత్తం 36 మంది విద్యార్థినిలు ఖురాన్ చదువుట పూర్తి చేసినారు. వారిని పాఠశాల కళాశాల యాజమాన్యం సన్మానించారు. అందులో భాగంగానే ఖురాన్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. విద్యార్థినిలను శాలువాలతో పూలమాలలతో సన్మానించి వారికి స్కాలర్షిప్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖురాన్ పూర్తి చేసిన విద్యార్థినుల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాఠశాలకు హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డి. కృష్ణకుమారి. చేతుల మీదుగా కళాశాల సిబ్బంది సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు ఇతర కుటుంబ సభ్యులు పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది ఆ అల్లా ప్రార్ధన (దువా)తో ముగించారు.

## మెగా జాబ్ మేళాకు.. భారీ స్పందన

మొదటి పేజీ తరువాయి

ఆధ్వర్యంలో నిర్వహించబడడం ప్రత్యేకతను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఎంపీ నాగరాజు పత్తిపాడు ఎమ్మెల్యే మాజీ ఐపీఎస్ రామాంజనేయులు, మాజీ డిజిపి రవీంద్రనాథ్,జై భీమ్ సంస్థల అధినేత డాక్టర్ బరిగెల శివ,మాజీ ఎక్స్ మినిస్టర్ మారెప్ప,అపెక్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లేశ్వరి,వీరభద్ర గౌడ్ ప్రముఖులంతా పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రముఖులు, వ్యక్తలందరు మాట్లాడుతూ సమాజంలో మంచి తలపెట్టాలనే ఆలోచన రావడం గొప్ప విశేషం అన్నారు తెలుగు రాష్ట్రాల్లో పెరిగిపోయి... పేరుకుపోతున్న నిరుద్యోగ యువతను ఆదుకోవడంలో ఎంతో గొప్పతనం దాగిందన్నారు.బహుజన టైమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా అనేకమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా రానున్న కాలంలో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపడుతూ ప్రజాసేవకు పార్టీలకు అతీతంగా చేరవవ్వాలని సూచించారు.జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించిన శివప్రసాద్,దుర్గాప్రసాద్ లను ప్రత్యేకంగా అభినందించారు.నేటి యువత కోసం పాటుపడడంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన తప్పకుండా సహకారం అందిస్తామని ప్రముఖులంతా హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బాధ్యత కలిగిన వ్యక్తులందరూ ఇలాంటి కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చే విధంగా సహాయపడగలరని పేర్కొన్నారు. సమాజానికి మంచి తలపెడితే తిరిగి అంతే మంచిని భగవత్స్వరూపుని రూపంలో పొందుకోగలమని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అవకాశం ఉన్న ప్రతి జిల్లాలో ఇలాంటి జాబ్ మేళా కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగాలని ప్రత్యేకిస్తూ సూచించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండి జై భీమ్ సంస్థల అధినేత డాక్టర్ బరిగెల శివ పాల్గొనడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### ఇజ్రాయిల్ 'విరమణ' ఉల్లంఘన

గాజా : హమాస్ బందీలందరినీ విడుదల చేయాలని ఆదేశించినప్పటికీ, ఇజ్రాయిల్ గాజా దాడి నుండి వెనక్కి తగ్గడం లేదు. 24 గంటల్లో గాజాపై ఇజ్రాయిల్ దాడిలో ముగ్గురు మృతి చెందగా, 11 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని తుల్కరిమ్ డిప్యూటీ గవర్నర్ ఫైసల్ సలామా మాట్లాడుతూ... ఇజ్రాయిల్ నిరంతరం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. తుల్కరిమ్ శరణార్థి శిబిరంలో 50 ఇళ్ళు, 280 దుకాణాలు కూల్చివేయబడ్డాయి. ప్రస్తుతం శిబిరంలో 50 కుటుంబాలు మాత్రమే ఉన్నాయన్నారు. వెస్ట్ బ్యాంక్ పశ్చిమ ప్రాంతంలో జనవరి 21 నుండి భారీ దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 55 మంది మరణించారు. అదే సమయంలో, గాజాలో భవన శిథిలాలు సహా చెత్తను తొలగించడానికి యంత్రాలతో వచ్చిన వాహనాలకు ఇజ్రాయిల్ గాజాలోకి ప్రవేశ అనుమతి నిరాకరించింది. ఆరు చిన్న యంత్రాలను మాత్రమే రవాణా చేశారు. వందలాది వాహనాలు అనుమతి కోసం వేచి ఉన్నాయి.

# ఏసీబీకి చిక్కిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బొప్పూరి ఆనంద్ కుమార్



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఫిర్యాదుదారునికి సంబంధించిన ముందుగానే మంజూరైన రూ.33,32,350/- విలువైన బిల్లును ప్రాసెస్ చేసినందుకు గాను బహుమతిగా, మున్ముందు రాబోయే బిల్లుల మంజూరీకి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడం కోసం అతని నుండి రూ.1,33,000/- డిమాండ్ చేసి అందులో భాగంగా రూ.1,00,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు చిక్కిన తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ యొక్క జనరల్ మేనేజర్ (పూర్తి అదనపు బాధ్యతలు), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - బొప్పూరి ఆనంద్ కుమార్. ఈ సందర్భంగా ఎవరైనా అధికారి లంచం అడిగితే 1064కు డయల్ చేయండి అని అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

దామెర మండలం ల్యాదెల్లలోని సాగునీటి పారుదల శాఖకు సంబంధించిన పాత భవనాలు ఖాళీగా ఉండటంతో అందులో మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం ల్యాదెల్ల గ్రామంలోని సాగునీటి పారుదల శాఖ సంబంధించిన భవనాలను వివిధ శాఖల అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఆసక్తి ఉన్న రంగాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు వారికి నైపుణ్యాభివృద్ధిని సాధించే విధంగా నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ఇరిగేషన్ కు చెందిన పాత భవనాలకు మరమ్మతు పనులతో పాటు తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, టాయిలెట్స్, విద్యుత్తు, లైటింగ్, పెయింటింగ్, తదితర పనులు పూర్తి చేసినట్లయితే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంతో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చునని పేర్కొన్నారు. మండలంలోని స్వయం సహాయక సంఘాలకు కావాల్సిన శిక్షణ, వనరులను సమకూర్చేందుకు పరిశీలించినట్లు తెలిపారు. వి- హబ్ , పరిశ్రమలు, ఐటి శాఖలతో ఒప్పందం చేసుకుని ఈ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంతో పాటు చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను తయారు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జనపనార (జ్యూట్) సంచుల తయారీ, ఇతర జ్యూట్ ఉత్పత్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టేందుకు, మహిళలకు మిషన్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, బ్రాండింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కుట్లు అల్లికలు, మగ్గం, రెడీమేడ్ దుస్తుల తయారీ, కంప్యూటర్, తదితర అంశాలలో శిక్షణను ఇచ్చేందుకు ఈ శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్రమిత అసంక్రమిత వ్యాధులకు స్క్రీనింగ్ చేసి వ్యాధి నిర్ధారణ చేయాలి

# కలెక్టర్ గారు కబ్జా కోరులనుండి ప్రభుత్వ భూమిని కాపాడండి

**ఎల్లపూర్ గ్రామ ప్రజల గోడు..**

**లేదంటే మేము రాస్తారోకో ధర్నాలకు సైతం సిద్ధం..**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ 65 డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిని (అంగడి జాగ) కబ్జాకు గురి కాకుండా చూడాలని గ్రామ ప్రజలు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే ఎల్లాపూర్ గ్రామంలో సర్వేనంబర్ 316లో సుమారు 4.15 గుంటల భూమిని 1981లో అప్పటి సర్పంచ్ అయిన పది చంద్ర రెడ్డి గ్రామ పంచాయితీ అవసరాల కోసమని కొనుగోలు చేసారు. అట్టి భూమిలో అప్పుడు ప్రజల అవసర కోసం సంత ఏర్పాటు చేయడం జరిగింది. కాలక్రమేణా సంత ఆగిపోయింది 1988 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ అయినటువంటి గోలి రామకృష్ణ రెడ్డి అప్పటి మంత్రి రంగారావు సహకారంతో ఎల్లాపూర్ గ్రామానికి పశువుల దవాఖాన కోసం అంగడి భూమిలో నుండి కొంత భూమిని అప్పటి పాలక వర్గం తీర్మానం చేసి కొంత స్థలాన్ని దవాఖాన కోసం కేటాయించడం జరిగింది. అందులో ప్రజల అవసరాలకోసం మంచినీటి భావి కూడా తవ్వించారు. రంగారావు సహకారంతో గ్రామ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హాసన్ పర్తి గ్రామానికి వెళ్లి చదువుకుంటున్నారని గ్రహించి ఎల్లాపూర్ కు ఉన్నత పాఠశాలను మంజూరు చేసారు. అందుకు గాను అట స్థలం కోసం ఇందులో నుండి కొంత భూమి కేటాయించడం జరిగింది. అన్ని రెవెన్యూ రికార్డులలో కూడా గ్రామ పంచాయతీ అంగడి భూమి అని నమోదు జరిగింది. కాలక్రమేణా ధరణి గ్రామ ప్రజల పాలిట శాపంగా మారిందని ధరణిలో పాతవారు పట్టకు రావడంతో కబ్జాదారుల పాలిట వరంలా మారింది. ఇందుకు గాను అధికారులు ఎంతోకొంత ముట్ట చెప్పగా కొత్త పాసు బూకులు వారికీ జారీ చేయడం జరిగిందని ఇట్టి విషయమై సంబంధిత అధికారులనైటువంటి ఎంఆర్ఓకి, ఆర్డిఓకి, కలెక్టర్ కి కూడా వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ భూములు కాపాడవలసిన ప్రస్తుత ఎంఆర్ఓ ఈ భూమిని నాలా కన్వర్షన్ చేయడం ఎంత వరకు సబబు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా అక్రమ సంపాదన కోసం ఎంతటి పని చేయడానికి ఐనా వెనుకాడని అధికారిపై చట్టరీత్య చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి అక్రమంగా జారీ చేసిన బుక్కులు రద్దుకు చేసి మా అంగడి భూమిని ప్రభుత్వ అవసరాలకు వాడుకోవాలని గ్రామ ప్రజలు కోరారు. రెండు మూడు రోజుల్లో కలెక్టర్ స్పందించకుంటే ఎంఆర్ఓ కార్యాలయం, ఆర్డిఓ కార్యాలయాల ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు పెద్దఎత్తున చేస్తామని ఎల్లాపూర్ గ్రామ ప్రజలు తెలిపారు.

# సంక్రమిత అసంక్రమిత వ్యాధులకు స్క్రీనింగ్ చేసి వ్యాధి నిర్ధారణ చేయాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అనుమతితో వరంగల్ జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారికి నేటి నుండి మార్చి 31 వరకు సంక్రమిత అసంక్రమిత వ్యాధులకు స్క్రీనింగ్ చేసి వ్యాధి నిర్ధారణ చేసిన తగు చికిత్సలు అందించాలని ఆదేశించినారు. గురువారం హైపర్ టెన్షన్ కొరకు 3982 స్క్రీనింగ్ చేయగా 20 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు 3701 మందికి మదుమేహం కొరకు స్క్రీనింగ్ చేయగా 14 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు తెలిపినారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కూడా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియ మార్చి 31 వరకు జరుగునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపినారు. వరంగల్ జిల్లాలో 100 శాతం పూర్తి చేయడానికి ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, పల్లె దావకాన వైద్యాధికారులు, పట్టణ దావకాన వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్ ఈ కార్యక్రమంపై పర్యవేక్షణ చేస్తూ జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారి అందరిని స్క్రీనింగ్ చేస్తున్నారు కాబట్టి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా పరీక్షలు చేసుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ఎన్ సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్ మరియు ఎన్సిడి కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమం పర్యవేక్షిస్తున్నారు.



# ఉపాధి హామీ పథకంలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన వివిధ పనులను గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనులు, వాటి పురోగతి, రానున్న మార్చినాటికి సంబంధించి ఉపాధి పనుల గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం నిర్దేశిత పనులను పూర్తిచేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. మొక్కలు పెంపకానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీలో వ్యవసాయ అనుబంధ పనులకు సంబంధించినవి పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు, ఉపాధి కూలీలకు పని దినాల సంఖ్యను పూర్తిస్థాయిలో కల్పించడం, నిర్దేశిత లక్ష్యాన్ని మార్చి నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చూసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. డీఆర్డీఓ మేన శ్రీను మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు రెండు లక్షల యాభైనాలుగు వేలుగా నిర్దేశిత లక్ష్యంగా ఉందని, మిగతా నిర్దేశిత లక్ష్యాన్ని మార్చినాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఎంపీడీఓలు, పంచాయతీరాజ్ అధికారులకు తెలియజేశారు. ప్రత్యేక ప్రణాళికతో వంద శాతం పనులను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య కేసుపై ప్రభుత్వ కీలక నిర్ణయం

**ఐబీఐసీడీ విచారణకు ఆదేశం**

**హైదరాబాద్,ఫిబ్రవరి20(జై భీమ్ న్యూస్):**

జయశంకర్ భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య తీవ్ర కలకలం రేపుతోంది. లింగమూర్తి హత్య ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ హత్యపై సీబీసీఐడీ ఎంక్వైరీ వేయాలని నిర్ణయించింది. మేడిగడ్డ అవినీతిపై పోరాడుతున్నందుకే లింగమూర్తిని హత్య చేసారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. మరోవైపు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన అనుచరులే రాజలింగమూర్తిని చంపారని మృతుడి భార్య, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా నడిరోడ్డు మీద తన భర్తను హత్య చేయించారన్న రాజలింగమూర్తి భార్య సరళ ఆరోపించారు. అన్ని ఆపేస్తే పది లక్షల రూపాయలు ఇస్తామని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారని తెలిపారు. మేడిగడ్డ కేసు గెలుస్తామని అక్కసుతో తన భర్తను దారుణంగా హత్య చేయించారని అన్నారు. కొత్త హరిబాబు రేణిగుంట్ల సంజీవ్ బుర్ర చంద్రయ్య, బుర్ర కొమురయ్య రేనిగుంట్ల కొమురయ్య మరికొంతమంది కలిసి హత్య చేశారని సరళ ఆరోపించారు. ఇప్పటికే భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు రాజలింగమూర్తి బంధువులు చేరుకున్నారు. కాగా... బైక్‌పై వెళ్తున్న రాజలింగమూర్తిని ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి హత్య చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుపై లింగమూర్తి కేసు వేశారు. ఆ ఫిర్యాదుతో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుతో పాటు ఐదుగురిపై కేసు నమోదు అయ్యింది. దీంతో పాటు భూపాలపల్లిలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై రాజలింగమూర్తి కేసు వేశారు.

# పవిత్ర రంజాన్ మాసంలో ప్రభుత్వం ద్వారా మౌళిక సౌకర్యాలు కల్పించండి

**ఇఫ్తార్ వేళల్లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల నుంచి, ట్రాఫిక్ చాలన్లను మినహాయించండి**
**ఫుట్ పాత్, చిరు వ్యాపారులు, హెూటళ్లు, హరీస్ స్టాల్స్, కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూరగాయల షాపులకు మినహాయింపు కల్పించండి**
**జిల్లా కలెక్టర్ కు, ఏసీపీలకు, మున్సిపల్ కమిషనర్ కు, విద్యుత్ ఎస్ఈకి ఎంఐఎం నేతల వినతి పత్రం**



**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

మార్చి 2వ తేదీ నంచి పవిత్రమైన రమజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో నగరంలోని అన్ని మస్జిదుల వద్ద, ముస్లిం కాలనీల్లో అధికారులు చేయాల్సినటువంటి ఏర్పాట్లపై కరీంనగర్ ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, టౌన్ ఏసీపీకి, నగరపాలక సంస్థ కమిషనర్ కు జిల్లా ట్రాన్స్కో ఎన్పీడీసీఎల్ ఎస్ఈలకు గురువారం వినతిపత్రాలు అందజేశారు. రంజాన్ పండగ ఏర్పాట్లకు ప్రభుత్వం ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ నెలలో నగరంలో ముస్లిం కాలనీల్లో, మస్జిద్ లలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మసీదుల వద్ద నీటి ట్యాంకర్ల ఏర్పాటు చేయడంతో పాటు, నగరంలో నీటి ట్యాంకర్ల కొరత లేకుండా చూడాలని సూచించారు. నగరంలో మసీదుల వద్ద అదనపు క్లీనింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా అపరిశుభ్ర వాతావరం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజిలను శుభ్రపరచాలని, మస్జిద్ లలో పనిచేస్తున్న ఇమామ్ లకు, మౌజన్ లకు జీతాలు రిలీజ్ చేయాలన్నారు. రంజాన్ నెల కోసం కరీంనగర్లో ఏర్పాటు చేసిన విధంగా అన్ని మున్సిపల్ ఏరియాలో గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు. దింతో పాటు నగరంలో కిరాణా షాపులు, ఫ్రూట్స్, కూరగాయలు, హెూటల్స్, హరీస్ స్టాల్స్ లకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, ఫుట్ పాత్ ల వద్ద అమ్ముకునే చిరు వ్యాపారులను పోలీసులు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ కు.. అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కు నగరపాలక సంస్థ కమిషనర్కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు. వేసవికాలం దృష్ట్యా రంజాన్ నెలలో నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అదనపు లోడ్ పడినపుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రీట్ లైట్స్ ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు మసీదుల వద్ద లైటింగ్ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేపట్టాలని చెత్త సేకరణ ఆటోలు పూర్తిగా అన్ని కాలనీలో తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, ఏసీపీలు మాట్లాడుతూ రంజాన్ నెలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా జరుపుకోవాలని సూచించారు. మసీదుల వద్ద శామియానాలు, వాటర్ ఫెసిలిటీ, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రంజాన్ నెలకు సంబంధించి ఏర్పాట్లపై త్వరలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఆన్ని కాలనిల్లో తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. మంచినీటి ట్యాంకర్లు అదనంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఓవర్ లోడ్ పడినప్పుడు ఇబ్బందులు లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అదనంగా ఉంచడంతో పాటు మొబైల్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు.. అదనపు శానిటేషన్ టీమ్స్ ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి సూచించారు. ఎంఐఎం నేతలు కోరిన విధంగా రంజాన్ మాసం సందర్భంగా షాపులు 24 గంటలు నడుపుకోవడాన్ని పరిశీలించాలన్నారు.. ఫుట్ పాత్ లపై ఉండే చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రంజాన్ నెలలో ఇఫ్తార్ తో పాటు సహార్ సమయాల్లో తనిఖిల పేరుతొ, చాలన్ల పేరుతో ఇబ్బందులు కలిగించద్దని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని టౌన్ ఏసీపీకి కు ఎంఐఎం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్ దబీర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు సాజిద్, అబ్దుల్లా ఆసిమ్, మాజీ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# భాగస్వాముల శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్







**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్, నియంత్రణ సంస్థ, హనుమకొండ సంపూర్ణ సురక్ష కేంద్రం హన్మకొండ ఆధ్వర్యంలో భాగస్వాముల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐఎంఎ సమావేశమందిరంలో పిహెచ్సి, యూపిహెచ్సి, వైద్యాధికారులు, ఎంఎల్ హెచ్ పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్మోహన్ రావు అధ్యక్షత వహించగా ఇన్చార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ బి.విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థల కృషితో హెచ్ఐవి గురించి ప్రజల్లో అవగాహన పెంపొందిందని అలాగే పాజిటివ్ కేసులు తగ్గుతున్నాయని ,అయినప్పటికీ ఇంకా చాలామంది పరీక్షలకు ముందుకు రావడానికి వెనుకడుతున్నారని, వైద్యాధికారులు, సిబ్బంది హైరిస్కు గ్రూపుల నమ్మకాన్ని చూర గొనాలని, గోప్యత పాటిస్తూ వారికి భరోసా ఇవ్వాలన్నారు. ఐసీటీసీ కౌన్సిలర్లు, టిబి సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని, టిబి, హెచ్ఐవి నిర్ధారణ, గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి స్క్రీనింగ్, ఎ ఆర్ టి చికిత్స సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. హెచ్ఐవి పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. నిర్ధారణ తగిన చికిత్స, ఫాలోఅప్ సేవలు అందించడం వల్ల మరణాలు రేటు చాలావరకు తగ్గించగలిగామన్నారు. అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం, టిబి ఆసుపత్రి హనుమకొండలో ఉందని దీని ద్వారా వైద్యాధికారులు, సిబ్బంది, ఎంఎల్ హెచ్ పిలు, హెచ్ఐవి పరీక్షలు పెంచడంలో అలాగే అవగాహన కలిగించడంలో మరింత కృషి చేయాలని, అందరితో సమన్వయంతో పనిచేయాలన్నారు. టిబి ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా మానసిక, ఆరోగ్య పరమైన కౌన్సిలింగ్, సుఖ వ్యాధుల పట్ల అవగాహన, చికిత్సకు సంబంధించిన సమస్యల గురించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డాక్టర్ టి మదన్ మోహన్ రావు, పిఓడిటిటి డాక్టర్ కే లలితాదేవి, డిటిసిఓ డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇఫ్తాదర్ అహ్మద్, డాక్టర్ మంజుల, డాప్కో జిల్లా మేనేజర్ స్వప్న మాధురి, సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ ఇక్బాల్ పాషా, డెమో వి అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాస్, డాప్కోనుండి రామకృష్ణ, ఐసిటిసి కౌన్సిలర్ సురేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతర కార్యక్రమంలో మల్టీవ్ నుండి వచ్చిన ఎన్ ఐ ఆర్ డి సిబ్బంది సంపూర్ణ సురక్ష కేంద్రంలపైన అవగాహన కలిగి హెచ్ఐవి, ఎయిడ్స్ పైన శిక్షణ పొందారు. కార్యక్రమాన్ని డిఏపిసియూ – రామకృష్ణ, ఎస్ ఎస్ కే కౌన్సిలర్ సురేష్, ఎస్ఎస్కే మేనేజర్ ఇక్బాల్ పాషా, హనుమకొండ జిల్లాలోని అన్ని ప్రాథమిక, అర్బన్ ఆయుష్మాన్ భస్తి దావకాన పల్లె దవాఖాన , మెడికల్ ఆఫీసర్లు, ఎస్ఎస్ కె ఓఆర్ డబ్ల్యూస్, జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు మారి, వార్డ్, ఆర్డీఎంఎం సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు దొంగతనం చేసిన వ్యక్తుల అరెస్టు



**వరంగల్ జిల్లా జై భీమ్ క్రైమ్ న్యూస్**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అయోధ్యపురం రైల్వే గేట్ వద్ద మడికొండ పోలీస్ వారు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు యువకులు అనుమానస్పదంగా సంచరించడం గమనించి వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా వారిని వివరాలు అడగడంతో పొంతనలేని సమాధానాలు చెప్పడం గమనించి వారిని తనిఖి చేయగా ఇద్దరి వద్ద రెండు కవర్ లు గుర్తించి అందులో ఏమి ఉందని అడుగగా వారు బంగారం ఉంది అని చెప్పడంతో వెంటనే వారిని అదుపులోకి తీసుకొని ఇద్దరు పంచుల సహాయంతో పంచనామా నిర్వహించగా వారి వద్ద బంగారం లభించింది. ఇది ఎక్కడిది అని వారిని ప్రశ్నించగా ఈ నెల 12న వరోజున రాజీవ్ గృహ కల్ప, ఇందిరమ్మ కాలనీ, కడిపికొండ నందు నివాసం ఉంటున్నా కోట శ్రీనివాస్ ఇంట్లో నుండి దొంగిలించ్చామని చెప్పడంతో వెంటనే పంచులను తూకం వేసే వ్యక్తిని పిలిచి దానిని తూకం వేయగా సుమారు 240గ్రాములు ఉంది. వీటి విలువ సుమారు 17 లక్షల రూపాయలు ఉంటుంది. నిందితుల వద్ద 8700/- రూపాయలు నగదును స్వాదినం చేసుకోవడమైనది. నేరస్థుల వివరాలు తెలుసుకోగా వారి పేర్లు బానోత్ ఉదయ్, బిర్రు ప్రణీత్ అని తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఖాజిపేట ఏసిపి తిరుమల్ ని మడికొండ ఇన్స్పెక్టర్ పి. కిషన్ ని, ఖాజిపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ ని, కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణని, వంగర సబ్ -ఇన్స్పెక్టర్ దివ్యని, మడికొండ సబ్-ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రామ్ చందర్, హెడ్ కాన్స్టేబుల్ రామనాథం, కాన్స్టేబుల్ రాకేష్, నాగరాజు, ఇతర సిబ్బంది అందరిని సెంట్రల్ జోన్ డీసీపీ షైక్ సలీమా ఐపిఎస్, వరంగల్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ అభినందించారు.

## పీడీఎస్ బియ్యం పట్టుకున్న కమలాపూర్ పోలీసులు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కమలాపూర్ గ్రామానికి చెందిన మౌటం కుమారస్వామి అను అతడు తన ఇంటి ముందు పిడిఎస్ బియ్యాన్ని నిలువ ఉంచినాడనే సమాచారం మేరకు సబ్ ఇనస్పెక్టర్ వీరభద్రం సిబ్బంది అక్కడికి వెళ్లి 5 క్వింటాళ్ల బియ్యమును సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. అట్టి బియ్యం విలువ సుమారు 19,500/- ఉంటుందని ఇన్స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు.

## నిజ నిర్ధారణకు ఎంక్వయిరీ కమిటీ



**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**
**అసిస్టెంట్ లేబర్ అధికారిపై అవినీతి ఆరోపణల నిర్ధారణకు కమిటి ఏర్పాటు**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

నర్సంపేట అసిస్టెంట్ లేబర్ అధికారి పై ఫిర్యాదు నేపథ్యం లో ఎంక్వైరీ కోసం కమిటి ఏర్పాటు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నర్సంపేట అసిస్టెంట్ లేబర్ అధికారి అవినీతి పాల్పడ్డాడని ఆరోపిస్తూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘానికి చెందిన సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి నిజాలను నిగ్గు తేల్చుడానికి నియమించినట్లు, 10 రోజుల్లో విచారణ నిర్వహించి నివేదిక అందజేయాలని కమితిను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్, వివిద కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సమస్యలు సవరించండి.. సత్వర న్యాయం చేయండి

**శాశ్వత పరిష్కారంగా ఎస్సీ వర్గీకరణ జరగాలి**
**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**



ఎస్సీ వర్గీకరణ ఆమోద ప్రక్రియలో నెలకొల్పు ఒడిన తప్పులను ఎత్తిచూపుతూ శాశ్వత పరిష్కారం చేసే విధంగా భవిష్యత్తులో ఏ చిన్న కులానికి ఇబ్బందులు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నివేదిక విచారణ కమిషన్ చైర్మన్ ను కలిసి పూర్తి వివరాలు అందించారు. పదనంతరం పత్రికా సమావేశం నిర్వహించి వర్గీకరణలోని ప్రధాన అంశాల పట్ల జరిగినా అన్యాయాన్ని కులం కుశంగా వివరించారు. ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానించి ఆమోదించినప్పటికిని పలు అంశాల పట్ల జరిగిన అన్యాయాన్ని సవరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు కమిటీ సభ్యులను కలిసి ముందే వివరించినట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ లోని స్వల్ప లోపాలను రాజకీయ కోణంలో చూడకుండా కులాల అభ్యున్నతి మేలుకు దోహదపడగలిగే విధంగా సవరించాలని పేర్కొన్నారు. ప్రధాన అంశాలను కింది విధంగా వివరించారు.

**భవిష్యత్ లో ఏ కులంలో రిజర్వేషన్ల విషయంలో అసంతృప్తి రావద్దు**
**ఎస్సీ వర్గీకరణ నివేదిక వచ్చినాకే అసెంబ్లీ సమావేశాలు పెట్టాలి**
**కమిషన్ నిత్యం ఎస్సీ కులాలకు అందుబాటులో ఉండి వారి ఆకాంక్షలను తెలుసుకోవాలి.**
**అందరికీ న్యాయం జరిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూడాలి**
**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ**

ఎస్సీ రిజర్వేషన్ అంశం లోతుగా పరిశీలించేందుకు కమిషన్ గడువు పెంచిన నేపథ్యంలో అన్ని కులాలు అప్రమత్తంగా ఉండి మీకు న్యాయం జరగాల్సిన విషయంపై కమిషన్ ముందుకి తేవాలని 58 కులాల సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నా. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కమిషన్ ఇంతకు ముందు సమర్పించిన నివేదికలో లోపాలు ఉన్నాయని సీఎం,సబ్ కమిటీ కమిషన్ దృష్టికి తీసుకెళ్ళాం. ఈ నెల 4న కమిషన్ నివేదిక చర్చించకుండానే ఆమోదించారు. అందులో కొన్ని లోపాలు ఉన్నాయని మంత్రివర్గ ఉపసంఘం, కేబినెట్, అసెంబ్లీలో గుర్తించలేదు, చర్చ జరుగలేదు. లోపాలను సవరించే ప్రయత్నం చేయడానికి ప్రభుత్వం సమయం తీసుకోలేదు. గతంలో 4 గ్రూప్ లు ఉండగా ఇప్పుడు 3 గ్రూపు లు గా చేయడం వెనుక లోపాలు ఉన్నాయని, నివేదిక లోపభూయిష్టంగా ఉందని చెప్పాం. హేతుబద్ధత, శాస్త్రీయత పరిగణలోకి తీసుకోవాలని కోరాం, ఐతే అక్తర్ నివేదికలో అవే లోపించాయి. మూడు గ్రూపుల్లో ఒక్కో గ్రూప్ నకు ఒక్కో విధానం చూశారు. కొందరికి వెనుకబాటు చూశారు, కొన్ని కులాలకి జనాభా చూశారు. ఇందులో శాస్త్రీయత, హేతుబద్ధత లోపించింది.

**ఇక్కడ న్యాయం అనే దానికి అర్థం లేదు**

జనాభా ప్రాతిపదిన రిజర్వేషన్ ఉంది. ఒక్కో గ్రూప్ లో వారి శాతానికి తగినట్లు ఉండాలి. కానీ అవేవీ చూడలేదు. దీనివల్ల అందరికీ న్యాయం జరుగలేదని రుజువైంది. గ్రూప్ 4 ఎందుకు రాలేదు, అందులో రావాల్సిన వారెవరు. ఇవేవీ పరిగణలోకి తీసుకోలేదు. నిన్న కమిషన్ ను మరోసారి కలిసి లోతుగా అధ్యయనం చేయాలని చెప్పాం. మాలలు మాత్రమే వర్గీకరణను వ్యతిరేకిస్తూ అడ్డుకుంటున్నారు కదా. మిగతా 58 కులాలు వర్గీకరణ కోరుతున్నాయి. 57 కులాల సంఘాలకు నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నా.. మరో వందేళ్ల వర్గీకరణకు అన్యాయం జరిగిందనే భవన రాకుండా అప్రమత్తంగా ఉందాం. ఆ విధంగా కమిషన్ నివేదిక ,ప్రభుత్వ నిర్ణయం అంత శాస్త్రీయంగా,న్యాయబద్ధంగా ఉండాలని కోరుతున్నాం. మాదిగలకు తమ కుల జనాభా మించి లాభం కోరుకోవడం లేదు, అందరికీ రావాలని కోరుతున్నాను. 75 ఏళ్ల తర్వాత జరుగుతున్న ప్రక్రియలో ప్రతి కుల సంఘం బాధ్యత ఉంది. ఆయా కులాల నాయకులు, మేధావులు అప్రమత్తంగా ఉండాలి. 10 తేదీ వరకు గల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఫలానా వారివల్ల మేము దోపిడీకి గురయ్యమనే పరిస్థితి రాకుండా చూసుకునే బాధ్యత ఆయా కుల నాయకులకు ఉంది. పూనా ఒడంబడిక జరిగిన సెప్టెంబర్ 24 ను ఇప్పటికీ కొన్ని దళిత సంఘాలు నిరసన దినంగా పాటిస్తున్నారు సెప్టెంబర్ 24న పూనా ఒడంబడిక జరిగిన రోజు అంబేద్కర్ ఆవేదన వ్యక్తం చేస్తూ కొబ్బరికాయలో కొబ్బరిని తీసుకొని చిప్ప మాత్రమే మాకు ఇచ్చారని చెప్పారు. ఆ రిజర్వేషనపై ఎదిగిన నాయకులే కమ్యునల్ అవార్డ్ వదులుకోవడం ద్వారా స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోల్పోయారు. 93 ఏళ్ల తర్వాత కూడా పూనా ఒడంబడిక పై నిరసన వ్యక్తం అవుతోంది. తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో భౌగోళికంగా తెలంగాణ కోరుతున్నామని,ఇంచు కూడా కోల్పోవడానికి కుదరదని చెప్పారు కేసీఆర్ సీమాంధ్ర పెట్టుబడి దారి వర్గం ఒత్తిడికి 7మండలాలు నీట మునిగాయి. 200కి పైగా ఆదివాసీ గ్రామాలు మునిగాయి. ఆదివాసీలు చెట్టుకొకరు, పుట్టకొకరు అయ్యారు. అందువల్ల ఏ మాత్రం నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మా మీద ఉన్నది. ఎస్సీ వర్గీకరణ జరిగే సమయంలో ఎవరికీ నష్టం లేకుండా ప్రతి కులం భాగస్వామ్యం కావాలి. రిజర్వేషన్ ఫలాలు కోసం అన్ని కులాలు లిఖిత పూర్వకంగా వినతుల ఇవ్వాలి. కమిషన్ తమ వద్దకు వచ్చేవారికి అందుబాటులో ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద మళ్లీ కమిషన్ నివేదికను తెప్పించే ప్రయత్నం చేయకుండా పూర్తి స్థాయిలో సమయం వెచ్చించే చూడాలి. గతంలో ప్రభుత్వం కొంత ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 10వ తేదీ వరకు గడువు ఉన్నా 2న తెప్పించుకున్నారు. శాస్త్రీయత,హేతుబద్ధత లేకుండా నివేదిక తెప్పించి లోపాలు సవరించని కారణంగా మళ్లీ గడువు పొడిగించాల్సి వచ్చింది. మార్చి 10 వరకు గడువు పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు, 9వ తేదీ రాత్రి వరకు కూడా ప్రతి కులంపై లోతుగా అధ్యయనం చేయాలి. మార్చి 1నుంచి 5వరకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెడుతున్నట్లు ప్రచారం ఉంది. ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం పెడుతున్నట్లు సమాచారం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు 1 నుంచి పెట్టడం అంటే మళ్ళీ ఒత్తిడి చేస్తున్నారేమో మూడు గ్రూపులుగా చేసి హేతుబద్ధత లేకుండా చేశారు. గ్రూప్ బీలో మాదిగల తర్వాత ఉన్న 17 కులాలు జనాభా 40 వేలు మాత్రమే. సీ గ్రూప్ లో మాలలు కానీ ఇతర కులాలై 2.44లక్షలు ఉన్నారు. ఇందులో అభివృద్ధి చెందిన వారితో మరో గ్రూప్ ఏర్పాటు చేయాలి. 31.32.043 సింగిల్ మాదిగ జనాభా అండగా మాల,మాల అయ్యవార్ కలిపి 15.32 లక్షలు ఉంటుంది. మాలలు డీ గ్రూప్ లో చేర్చాలి, అందులోని అభివృద్ధి చెందని వారిని సీ లో ఉంచాలి.

మాజీ ఎంపీ బి వెంకటేష్ నేత షమీమ్ అక్తర్ నివేదిక తప్పుల దడకగా ఉంది,అన్యాయం తెలుసుకునేలా తమను జాగృతం చేశారు.గ్రూప్ 3లోని 26 కులాలకు జరిగిన అన్యాయం గమనిస్తే.. 17,71,682 మాలలు 15లక్షలు 27 వేల 143 ఇందులో మెరుగైన అభివృద్ధి పొందిన కులాలు,అభివృద్ధికి నోచుకోకుండా సంచార జీవితం గడుపుతున్న వారూ ఉన్నారు. ఈ విషయమై మంత్రి వర్గ ఉపసంఘం,కమిషన్ ను కలిసి వివరించాం.మాల సాలె మెతకాని కులం 1.33లక్షలు ౦32 =1.65 లక్షలు చూపారు. తెలంగాణలో లేదు, కర్ణాటకలో ఉందంటే కమిషన్ చైర్మన్ ఆశ్చర్యపోయారు.మహర్ 31,938 ఉంది.నేతకానీలు మహర్ సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారు.నేతకాని, మహర్ ఒకటే అని ఈ సర్టిఫికెట్స్ చెప్తున్నాయి.గ్రూప్ 3లో బలహీనంగా ఉన్న వారిని అందులోనే ఉంది,అభివృద్ధి చెందిన వారిని 4వ గ్రూప్ గా చేయాలని తెలిపారు.

# రాజలింగమూర్తి హత్య కేసుపై ఫాస్ట్రాక్ కోర్టులో విచారిస్తాం

**దీని వెనుక బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావుల హస్తం**
**హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**హైదరాబాద్,ఫిబ్రవరి20(జై భీమ్ న్యూస్):**

సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యపై సీబీసీఐడీతో విచారిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ హత్యపై పోలీసుల విచారణ జరుగుతోందని.. దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటామని తెలిపారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగమూర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించారని ఆరోపించారు. దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు. 'మీరు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు. బీఆర్ఎస్ నేతలు హత్యా రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. దోపిడీని ప్రశ్నిస్తే హత్య చేసే స్థాయికి దిగజారారని తెలిపారు. సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యను ఖండిస్తున్నాను" అని అన్నారు. మేడిగడ్డ అక్రమాలపై రాజలింగమూర్తి కోర్టులో పోరాడుతున్నాడని తెలిపారు. నీళ్లు పోసుకుని పెట్రోల్ అని చెప్పి అమాయకులు చనిపోవడానికి హరీష్ కారణం అయ్యారని దుయ్యబట్టారు. దోపిడీ బయట పడుతుందని హత్యలు చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. అడ్వకేట్ వామన రావును హత్య చేసిన వాళ్ళకే కేసీఆర్ టికెట్ ఇచ్చారన్నారు. హరీష్ రావు మానవత్వం ఉన్న మనిషేనా అని ప్రశ్నించారు. రాజలింగమూర్తి హత్యను డైవర్ట్ చేసేందుకు హరీష్ రావు కృష్ణా నీళ్ల గురించి మాట్లాతున్నారన్నారు. "స్కాముల గురించి ప్రశ్నిస్తే చంపేస్తారా? 15 నెలల నుండి కేసీఆర్ ఈ ఎవరికైనా కనిపించాడా? కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కేసీఆర్‌కు ఎలా తెలుసు? ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా భట్టి ఒంటరి పోరాటం చేశారు" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి: మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. హత్యకు కారకులను వెంటనే పట్టుకోవాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.

# ఆచార్య బాలకృష్ణారెడ్డికి ఆహ్వానం

**రాజనీతి శాస్త్ర సెమినార్ కు ఆహ్వానించిన హెచ్ఓడి డాక్టర్ సంగినేని వెంకట్**
**ఉన్నతమైన లక్ష్యాలను లక్ష్యసాధనాలుగా వ్యాపింపజేస్తున్న టీజీ సిహెచ్ఈ చైర్మన్ ఆచార్య. బికేఆర్**
**ఆచరణకు సాధ్యం కానీ విద్యా విధానాలను రూపింప చేస్తున్నారు**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యలో విద్యా ప్రమాణాలను పెంచే విధంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి చేస్తున్న కృషి వర్ణించలేనిది అంటూ కాకతీయ విశ్వవిద్యాలయ రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ అన్నారు. గురువారం హైదరాబాదులోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఆచార్య బాలకృష్ణారెడ్డిని కలిసి రాజనీతి శాస్త్రంలో జరగబోయే సంకీర్ణ రాజకీయాలు, ప్రజాస్వామ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ కు ఆహ్వానం పలికారు. కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో మార్చి 21, 22 తేదీలలో జరుగుతున్న జాతీయ సెమినార్కు తన అమూల్యమైన విలువైన సందేశాన్ని విశ్వవిద్యాలయ సమాజానికి దోహదపడే విధంగా సందేశమివ్వాలని కోరినట్లు తెలిపారు.ఆ రోజున జరుగు ప్రారంభ సమావేశానికి హాజరుకావాలని స్వయంగా తన కార్యాలయానికి వెళ్లి ఆహ్వానం పలకడం గర్భంగా ఉందని రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డా సంకినేని వెంకట్, తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా వడ్లకొండ సత్యనారాయణ, డా వాడపల్లి నాగరాజు, రీసెర్చ్ స్కాలర్స్ అంకెళ్ల శంకర్, కలిపికొండ వినోద్ లు పాల్గొన్నారు.

# విహారయాత్ర విషాదాంతం

**ఈత కోసం తుంగభద్ర నదిలో దిగిన డాక్టర్ మృతి**

**హైదరాబాద్,ఫిబ్రవరి20(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్‌కు చెందిన ఓ లేడీ డాక్టర్‌కు ఈతే ఆమె పాలిట మృత్యువుగా మారింది. కర్ణాటక రాష్ట్రంలోని హంపిలో ఈ ఘటన చోటుచేసుకుంది. హంపి వద్ద హైదరాబాద్‌కు చెందిన లేడీ డాక్టర్ మృతి తీవ్ర కలకలం రేపుతోంది. విహారయాత్రకు వెళ్లిన అనన్యరావు ఈత కోసం తుంగభద్ర నదిలో దూకారు. అయితే కాసేపటికే నీటి ప్రవాహంలో ఆమె కొట్టుకుపోయారు. రెండు రోజుల క్రితం స్నేహితులతో కలిసి ట్రిప్‌కు వెళ్లారు డాక్టర్ అనన్య రావు. హంపిలోని ఓ రిసార్ట్‌లో స్నేహితులతో కలిసి స్టే చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల తర్వాత తుంగభద్ర నదిని చూసేందుకు వెళ్లిన సమయంలో ఆ నదిలో ఈతకొట్టాలని వారు భావించారు. ఈ క్రమంలో డాక్టర్ అనన్య రావు 25 అడుగుల ఎత్తు నుంచి కిందకు దూకారు. కాసేపు స్విమ్మింగ్ చేశారు. అయితే కొద్దిసేపటికే మరోవైపు నుంచి అలలు రావడంతో నీటి ప్రవాహంలో డాక్టర్ కొట్టుకుపోయారు. ఈ విషయాన్ని గుర్తించిన స్నేహితులు ఆమెను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తుంగభద్రలో అనన్యరావు దూకుతున్న దృశ్యాలను స్నేహితులు వీడియో తీశారు. రెండు నిమిషాల పాటు స్విమ్మింగ్ చేయగా.. ఆ సమయంలో వ్యతిరేక దిశలో అలలు రావడంతోనే లేడీ డాక్టర్ కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. స్థానికంగా ఉన్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు స్నేహితులు. వెంటనే వారు అక్కడకు చేరుకుని దాదాపు మూడు గంటల పాటు తుంగభద్ర నదిలో గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు అనన్యరావు మృతదేహాన్ని బయటకు తీశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ కుమార్తె అనన్యరావు. ఆమె కూడా డాక్టర్ చదవు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో స్నేహితులతో కలిసి విహారయత్రకు వెళ్లిన అనన్యరావు ప్రాణాలు కోల్పోయింది. కుమార్తె మృతి సమాచారం తెలుసుకున్న అనన్యరావు తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

**చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం**
**బీఆర్ఎస్ పొలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీల్లు నములుతుంది : మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్,ఫిబ్రవరి20(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా



# గెలిపించిన లానింగ్, సథర్లాండ్



మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో మరో ఉత్కంఠ పోరుకు వేదికైంది. చివరి బంతి వరకు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఏడు వికెట్ల తేడాతో యుపి వారి యర్స్‌ను చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన యుపి మహిళల జట్టు 7వికెట్ల నష్టానికి 166పరుగులు చేసింది. ఆ లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 19.5ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ లానింగ్ (69బీ 49బంతుల్లో 12ఫోర్లు), సథర్లాండ్(41బీ 35బంతుల్లో 4ఫోర్లు) రాణించారు. వీరిద్దరికి తోడు షెఫాలీ వర్మ(26), కాప్(29నాటౌట్‌బీ 17బంతుల్లో 4ఫోర్లు) ఫర్వాలేదని పించారు. యుపి బౌలర్లు ఎక్లేస్టోన్, దీప్తి శర్మ, హ్యారీస్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యుపికి ఓపెనర్ నవ్‌గైర్(51బీ 27బంతుల్లో 6ఫోర్లు, 3సిక్సర్లు), సెహ్రావత్(37), హెన్రీ(33నాటౌట్‌బీ 15బంతు ల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. ఢిల్లీ బౌలర్లు సథర్లాండ్‌కు రెండు, కాప్, జొన్నాసెన్, అరుంధతి, మిన్నుకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సథర్లాండ్‌కు దక్కింది.

## ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్!

ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తన తొలి మ్యాచ్‌ని ఫిబ్రవరి 20న అంటే రేపు ఆడనుంది. అంతకు ముందు ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా పవర్‌ఫుల్ బ్యాట్స్‌మెన్ శుభ్‌మన్ గిల్ ప్రదర్శన కనిపించింది. రోహిత్ శర్మ, బాబర్ ఆజం వంటి ఆటగాళ్లను వెనక్కి నెట్టి శుభ్‌మన్ గిల్ వన్డేల్లో నంబర్-1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇటీవల, ఇంగ్లండ్‌తో ఆడిన మూడు వన్డేల సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది. ఈ సిరీస్‌లో గిల్ 2 అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో గిల్ 229 పరుగులు చేశాడు. చివరి వన్డే మ్యాచ్‌లో 112 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇది కాకుండా తొలి మ్యాచ్‌లో 87 పరుగులు, రెండో మ్యాచ్‌లో 60 పరుగులు చేశాడు. శుభమాన్ గిల్ ప్రస్తుతం 796 రేటింగ్ పాయింట్లతో ఉన్నాడు. వన్డేల్లో గిల్ రెండోసారి నంబర్-1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ అజామ్ ఇప్పుడు రెండో స్థానానికి పడిపోయాడు. ప్రస్తుతం బాబర్ ఆజం 773 రేటింగ్ పాయింట్లను కలిగి ఉన్నాడు. గత కొన్ని మ్యాచ్‌ల్లో బాబర్ ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. చాలా కాలం తర్వాత బాబర్ నంబర్-2కి పడిపోయాడు. బాబర్ ఇప్పుడు గిల్ కంటే 23 రేటింగ్ పాయింట్లు ముందు ఉన్నాడు.



## 270 కేజీల రాడ్ మెడపై పడి.. యశ్తికా ఆచార్య మృతి..

ప్రమాదవశాత్తు 270 కిలోల రాడ్ మెడపై పడింది. దీంతో మహిళా పవర్ లిఫ్టర్ యశ్తికా ఆచార్య (17) చనిపోయారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో ఉన్న జిమ్‌లో ఆమె ప్రాక్టీస్ చేస్తుండగా ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.జిమ్‌లో వెయిట్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా యశ్తికా ఆచార్య మెడపై రాడ్ పడింది. దీంతో వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. అయిత్తే అప్పటికే యశ్తికా చనిపోయిందని డాక్టర్లు చెప్పారు. ఈ ఘటనలో ట్రైనర్‌కు కూడా స్వల్ప గాయాలు అయినట్లు తెలిసింది. దీనిపై ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. శవపరీక్ష అనంతరం యశ్తిక మె భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని పోలీసులు చెప్పారు. రోజులాగే ఇవాళ కూడా యశ్తికా ఆచార్య జిమ్‌కు వెళ్లింది. ప్రతిరోజూ యశ్తికకు ట్రైనర్ దగ్గరుండి మరీ వెయిట్‌లు అందిస్తుంటారు. ఈరోజు ఆయన 270 కేజీల వెయిట్‌తో కూడిన రాడ్‌ను యశ్తికకు అందించారు. దాన్ని భుజాల మీదుగా చేతులతో యశ్తిక పట్టుకుంది. ఇక దాన్ని పైకి ఎత్తే సమయం రానే వచ్చింది. రాడ్‌ను పైకెత్తేందుకు యశ్తిక ప్రయత్నించింది. కానీ ఎందుకో ఆమె వల్ల కాలేదు. చేతులు పైకి లేవలేదు. ఈక్రమంలో యశ్తిక బ్యాలెన్స్ కోల్పోయింది. 270 కేజీల రాడ్‌తో సహా వెనుక వైపునకు పడిపోయింది. ఈక్రమంలో రాడ్ ఆమె మెడ భాగంపై పడింది. దీంతో మెడలోని నరాలు చిట్లిపోయాయి. దీంతో మెడ భాగం బెండ్ అయింది. ఇదంతా జిమ్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయింది.



## విదర్భకు ఆధిక్యం..



ముంబైతో జరుగుతున్న రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్ పోరులో విదర్భ కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 383 పరుగులు చేసింది. తర్వాత మొదటి ఇన్నింగ్స్ చేపట్టిన 270 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ఆకాశ్ ఆనంద్ (106) సెంచరీతో ముంబైని ఆదుకున్నాడు. అయితే మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో ముంబై ఇన్నింగ్స్ తక్కువ పరుగులకే ముగిసింది. విదర్భ బౌలర్లలో పార్థ్ రెఖాడె నాలుగు, యశ్ ఠాకూర్, హర్ష్ దూబె రెండేసి వికెట్లను పడగొట్టారు. తర్వాత రెండో ఇన్నింగ్స్ చేపట్టిన విదర్భ బుధవారం మూడో రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. యశ్ రాథోడ్ (59), కెప్టెన్ అక్షయ్ వాడ్కర్ (31) పరుగులతో క్రీజులో ఉన్నారు. విదర్భకు ఇప్పటి వరకు 260 పరుగుల ఆధిక్యం లభించింది. కేరళతో జరుగుతున్న మరో సెమీ ఫైనల్లో గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 222 పరుగులు చేసింది. కేరళ మొదటి ఇన్నింగ్స్‌లో 457 పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ అజారుద్దీన్ 341 బంతుల్లో 20 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 177 పరుగులు చేశాడు. తర్వాత తొలి ఇన్నింగ్స్ చేపట్టిన గుజరాత్‌కు ఓపెనర్లు ప్రియాంక్ పాంచల్, ఆర్య దేశాయ్ ఆదుకున్నారు. దేశా య్ (73) పరుగులు చేశాడు. ఆట ముగిసే సమయానికి ప్రియాంక్ 117 పరుగులతో క్రీజులో ఉన్నాడు.

## ఆరంభంలోనే పాకిస్థాన్‌కు షాక్



ఐసీసీ నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభ మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఈ మ్యాచ్ తొలి ఓవర్‌లోనే ఆ దేశ స్టార్ ఆటగాడు ఫకార్ జమాన్ ఫీల్డింగ్ చేస్తూ.. గాయపడ్డాడు. తొలి ఓవర్ వేసిన షాహీన్ అఫ్రిది బౌలింగ్‌లో మూడో బంతికి విల్ యంగ్ కవర్స్ మీదుగా షాట్ ఆడాడు. ఆ బంతిని ఆపేందుకు జమాన్ పరిగెత్తుకుంటూ వెళ్లాడు. అలా పరిగెత్తుతూ జారిపడిన ఫకార్ కుడికాలికి గాయమై మైదానంలో విలవిలలాడాడు.దీంతో ఫకార్‌ని మైదానం నుంచి తీసుకువెళ్లి.. అతని స్థానంలో కమ్రాన్ గులామ్‌ని సబ్‌స్టిట్యూట్‌గా తీసుకున్నారు. కాగా, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఫకార్ గాయం గురించి స్పందించింది. 'అతని కండరాల బెణికాయి అని.. అతన్ని వైద్యులు పరిశీలిస్తున్నారు. అతని ఆరోగ్యపై అప్‌డేట్‌ని త్వరలోనే ఇస్తాము' అని పిసిబి పేర్కొంది. అయితే ఫకార్ గాయం నుంచి కోలుకోవాలని ఫ్యాన్స్ ప్రార్థనలు చేస్తుండగా.. అతని గాయం కానీ తీవ్రమై బ్యాటింగ్ చేయలేకపోతే.. జట్టు తీవ్ర పరిస్థితులు ఎదురుకోవాల్సి ఉంటుందని సీనియర్లు అంటున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత ఫీల్డింగ్‌ను ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్ ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో ఓపెనర్ విల్ యంగ్(107) శతకంతో రాణించాడు. అతనికి టామ్ లాథమ్ మంచి భాగస్వామ్యాన్ని జోడించాడు. సెంచరీ చేసిన విల్ యంగ్ నజీం షా బౌలింగ్‌లో పెవిలియన్ చేరగా.. టామ్ లాథమ్ అదరిపోయే షాట్‌లతో జట్టును భారీ స్కోర్ వైపునకు తీసుకువెళ్తున్నాడు. 46 ఓవర్లు ముగిసేసరికి న్యూజిలాండ్ 4 వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది. క్రీజ్‌లో లాథమ్(95), గ్లెన్ ఫిలిప్స్(34) ఉన్నారు.

## నా కాలు విరగ్గొట్టేలా ఉన్నావు..

టీం ఇండియా స్టార్ ప్లేయర్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు అంటే.. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉంటారు. ఎంతో మంది యువ క్రికెటర్లు వారికి బౌలింగ్ వేయాలని.. వారిని ఔట్ చేయాలని కలలు కంటారు. అలాంటి అరుదైన అవకాశమే పాకిస్థాన్‌కు చెందిన ఫాస్ట్ బౌలర్ అవైస్ అహ్మద్‌కు లభించింది.ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు ఇప్పటికే భారత జట్టు దుబాయ్‌కి చేరుకొని అక్కడ ప్రాక్టీస్ ప్రారంభించింది. అయితే అక్కడ భారత ఆటగాళ్లకి నెట్స్‌లో బౌలింగ్ వేసే అవకాశం ఖైబర్ పఖ్తున్‌ఖ్వాకు చెందిన అవైస్‌కు లభించింది. అయితే అవైస్ బౌలింగ్ తీరు భారత స్టార్ బ్యాట్స్‌మెన్లను విపరీతంగా ఆకర్షించింది.ముఖ్యంగా అతను వేసిన ఇన్‌స్వింగ్ యార్కర్లకు ఫిదా అయిపోయారు. ప్రాక్టీస్ ముగిసిన అనంతరం రోహిత్ అవైస్‌ని పిలిచి వెన్నుతట్టి అభినందించారు. తన బౌలింగ్‌తో కాలు విరగొట్టేలా ఉన్నావు అంటూ హాస్యంగా కితాబు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభంకానుంది. అనంతరం ఫిబ్రవరి 23వ తేదీన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ తలపనుంది. లీగ్ దశలో చివరిగా మార్చి 2వ తేదీన భారత్, న్యూజిలాండ్‌తో మ్యాచ్ ఆడనుంది.



# యంగ్, లాథమ్ సెంచరీలు

ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభ మ్యాచ్‌లోనే ఆతిథ్య పాకిస్తాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గ్రూప్-ఎలో భాగంగా బుధవారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు 60 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చేతిలో ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టు 320పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ జట్టు 260 పరుగులకే కుప్పకూలింది. పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్(64), ఖుష్‌దిల్ షా(69) మాత్రమే అర్ధసెంచరీలతో రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో రూర్కే, సాంట్నర్‌కు మూడేసి, హెన్రీకి రెండు, బ్రాస్‌వెల్, స్మిత్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. 23న జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు భారత్‌కు కీలక మ్యాచ్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే ఆ జట్టు సెమీస్‌కు చేరే ఛాన్స్ ఉంది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు శుభారంభం దక్కలేదు. డ్వేన్ కాన్వే(10), కేన్ విలియమ్సన్(1), డారిల్ మిచెల్(10) తక్కువ స్కోరుకే పెవిలియన్‌కు చేరారు. దీంతో న్యూజిలాండ్ జట్టు 73 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత మరో ఓపెనర్ యంగ్, వికెట్ కీపర్ టామ్ లాథమ్ సెంచరీలతో ఆదుకున్నారు. విల్ యంగ్ 113బంతుల్లో 12ఫోర్లు, సిక్సర్ సహాయంతో 107 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత టామ్ లాథమ్, గ్లెన్ ఫిలిప్ స్కోరును పరుగెత్తించారు. ఈ క్రమంలోనే లాథమ్ సైతం సెంచరీ చేయగా.. ఫిలిఫ్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 320 పరుగులు భారీ స్కోరును సాధించింది. పాకిస్తాన్ బౌలర్లు రవూఫ్, నసీమ్ షాకు రెండేసి, అబ్రార్ అహ్మద్‌కు ఒక వికెట్ దక్కాయి. కరాచీ స్టేడియంపై భారత జాతీయ జెండా రెపరెపలాడింది. చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఐసీసీ నిబంధనల ప్రకారం ఏదైనా టోర్నీ జరుగుతున్న సమయంలో.. టోర్నీలో పాల్గొనే జట్లకు సంబంధించిన జెండాలను ఎగుర వేయాల్సి ఉంటుంది. అయితే, నిబంధనలకు విరుద్ధంగా గడాఫీ స్టేడియంలో భారత జెండాను పాకిస్తాన్ విస్మరించింది. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు(పిసిబి) దిగి వచ్చింది. మాజీ క్రికెటర్లు, పలువురు రాజకీయ నాయకులు సైతం పాక్ తీరును తప్పుబట్టారు. ఈ విమర్శలతో దిగొచ్చిన పాకిస్తాన్ బోర్డు ఎట్టకేలకు కరాచీ స్టేడియంపై భారత మువ్వన్నెల జెండాను ఏర్పాటు చేసింది.



జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem

## మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్ : సమంత



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు.. 'మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు.

## గోలీమార్ సిక్వేల్ రెడీ అవుతున్న పూరీ

అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ ప్రస్తుతం ఒక సాలిడ్ కంబ్యాక్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఆయన గత చిత్రాలైన లైగర్, డబుల్ ఇస్మార్ట్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఎలాగైన మళ్లీ హిట్టు కొట్టాలనే కసితో పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆయన లేటెస్ట్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటికి వచ్చింది. పూరీ జగన్నాథ్ గోపిచంద్ కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం గోలిమార్. ప్రియమణి కథానాయికగా నటించగా.. బెల్లంకొండ సురేష్ బాబు ఈ సినిమాను నిర్మించాడు. 2010లో విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా గోపిచంద్ కెరీర్‌లో మరిచిపోలేని చిత్రంగా మిగిలింది. పోలీస్ మాఫీయా బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో గంగారాం అనే పోలీస్ పాత్రలో ఆకట్టుకున్నాడు గోపిచంద్. అయితే ఈ సినిమా వచ్చి 15 ఏండ్ల అవుతున్న తర్వాత ఈ సినిమాకు పూరీ జగన్నాథ్ సీక్వెల్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన స్క్రిప్ట్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. గోపిచంద్ కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సీక్వెల్‌ను కూడా బెల్లంకొండ సురేష్ నిర్మించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఆసక్తిరేపుతున్న ఓదెల-2

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 కోసం తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్.










# రామ్‌చరణ్‌తో.. నటించనున్న రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతున్నది. 'పుష్ప-2'తో గత ఏడాది పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్న ఈ సొగసరి తాజాగా 'ఛావా' సినిమాతో మరో సూపర్‌హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. 'ఛావా' సినిమాలో ఈ భామ అభినయానికి సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక మందన్న తాజాగా తెలుగులో మరో భారీ ప్రాజెక్ట్‌కు అంగీకరించిందని వార్తలొస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం రామ్‌చరణ్ ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్న విషయం తెలిసిందే. బుచ్చిబాబు సానా దర్శకుడు. ఈ సినిమా తర్వాత సుకుమార్ దర్శకత్వంలో నటించనున్నారు రామ్‌చరణ్. 'రంగస్థలం' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానులు భారీ అంచనాల్ని పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌పై దృష్టి పెట్టారు దర్శకుడు సుకుమార్. గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరువయ్యేలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్న ఎంపిక చేసే ఆలోచనలో చిత్రబృందం ఉందని తెలిసింది. చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకూ కలిసి నటించలేదు. దీంతో వీరిద్దరి జోడీ కొత్తగా ఉంటుందనే ఆలోచనలో దర్శకుడు సుకుమార్ ఉన్నారని అంటున్నారు. అయితే ఈ సినిమా పట్టాలెక్కడానికి ఇంకా చాలా సమయం ఉండటంతో కథానాయిక విషయంలో లెక్కలు మారే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఎక్కువ శాతం రష్మికకే అవకాశాలున్నాయని ఫిల్మ్ సర్కిల్స్‌లో టాక్ నడుస్తున్నది.